# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 12

సంపుటి: 3 సంచిక: 10 | ఆగస్టు 28, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## హైడ్రా కేవలం హైదరాబాద్‌కే

# పరిమితమన్న సీఎం

- మీడియాతో చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- కవితకు బెయిల్ ఎలా వచ్చిందో వివరించిన రేవంత్
- 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు
- రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు
- పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.



హైదరాబాద్‌లో సంచలనంగా మారిన హైడ్రా కూల్చివేతలు, కవితకు బెయిల్, రైతు రుణమాఫీ లాంటి కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని.. హైడ్రా తన పని తాను చేసుకుపోతుందని చెప్పుకొచ్చారు. ఓఆర్ఆర్ అవతల ఉన్న గ్రామ పంచాయతీలు కూడా హైడ్రా పరిధిలో ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

- కవితకు కేటీఆర్ ఏం గిఫ్ట్ ఇచ్చారని చర్చ
- నెట్టింట రకరకాల కామెంట్లు చేస్తున్న శ్రేణులు



## ఒంగోలులో ఎఫ్ఎం రేడియో స్టేషన్

- ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా 234, రాష్ట్రంలో 22 చోట్ల ఏర్పాటుకు చర్యలు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 28: కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఎఫ్ఎం రేడియో స్టేషన్లలో ఒంగోలు నగరానికి స్థానం దక్కింది. బుధవారం ఇందుకు సంబంధించి ఢిల్లీ పీఐబీ ద్వారా సమాచారం వెలువడింది.



## పంచాయతీలకు నిధులొచ్చాయ్

- ఖాతాలకు రూ.37.95 కోట్లు
- రూ.4.64 లక్షలు వడ్డీ కూడా జమ
- గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం
- నిధులు లేక కునారిల్లుతున్న పల్లెలకు ఊరట



## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!



- క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం
- రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది
- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

## రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఉండాలి



హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పులకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలని%ౌ% అది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.


సానుభూతితో వ్యవహరించండి.. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు. డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వే లకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా%ౌ%? సక్సెస్ రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదనలేనా%ౌ% వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ –ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు%ౌ% ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించడానికి ఉన్న అవకాశాలను వివరించారు. ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు.

# హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు.పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో గల ఓపి, రక్త పరీక్షల ల్యాబ్ మరియు ఫార్మసీ సంబంధించిన వాటిని తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు వివరాలపై వాకబు చేసి ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజలపై సీజనల్ వ్యాధులు ప్రభావం అధికంగా చూపుతాయని జ్వర పీడిత సర్వే పగడ్బందీగా నిర్వహించి సీజనల్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు, యం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం మరియు ఆశాలు ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# భద్రత లేని తుమ్మలకుంట కల్వర్టు రోడ్డు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న తుమ్మలకుంట దగ్గర రోడ్డుకు కుంటకి దగ్గరగా ఉండటంతో మూలమలుపు వద్ద ఎలాంటి భద్రత ఏర్పాట్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో లైట్లు లేకపోయేసరికి వాహనాలు అదుపు తప్పి తుమ్మలకుంట చెరువులో పడే అవకాశం ఉందని దీనిపై అచ్చంపేట మున్సిపల్ అధికారులు చౌటపల్లికి వెళ్లే దారి లో ఉన్న తుమ్మలకుంట పక్కన ఉన్న రహదారికి రక్షణ కూడా నిర్మించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజల కోరుతున్నారు.

# కాటమయ్య రక్షణ కవచం ట్రైనింగ్



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 28 చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కాటమయ్య రక్షక కవచం ట్రైనింగ్ తిమ్మాపూర్ ఎక్సైజ సీఐ బాబా ఆధ్వర్యంలో జరిగినది చెట్టు ఎక్కే కల్లుగీత కార్మికుడు ప్రమాదానికి గురికాకుండా సేఫ్టీ కిట్టు ఎలా ఉపయోగించాలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ ట్రైనింగ్ లో ఎక్సైజ్ ఎస్సై శ్రీకాంత్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కాటమయ్య రక్షక కవచం వచ్చింది సేఫ్టీకిట్టు ట్రేనర్స్ జస్వంత్ మేడగొని బుచ్చయ్య గౌడ్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది మండలంలోని అన్ని గ్రామాలు సేఫ్టీ కిట్టు ట్రైనింగ్ తీసుకొని విజయవంతంగా చెట్టు ఎక్కి సేఫ్టీ కిట్టు ఉపయోగించారన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రంగౌడ్ ఎక్సైజ్ సిబ్బంది గౌడ సంఘం గ్రామ శాఖల అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్ బుర్ర తిరుపతి గౌడ్ బత్తిని మల్లేశం గౌడ్ ఆకుల శ్రీనివాస్ గౌడ్ గట్టు మొగిలి గౌడ్ జిల్లా నాయకులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ మెరుగు రాజా గౌడ్ మెరుగు శ్రీనివాస్ గౌడ్ తాళ్లపల్లి చిన్న చంద్రయ్య గౌడ్ బుర్ర సంపత్ గౌడ్ కక్కర్ల రాములు గౌడ్ కక్కెర లక్ష్మీనారాయణ గౌడ్ వివిధ గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకొని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించి మండలంలోని విద్యార్థులందరు షెడ్యూల్ ప్రకారంవినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జడ్పీ సీఈఓ చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, ఎంఈఓ పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

# మహిళలు పారిశ్రామికంగా, ఆర్థికంగా రాణించే దిశగా మహిళ శక్తి ద్వారా కృషి.

- మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ శక్తి ద్వారా కృషి చెయ్యాలి.
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి ద్వారా కృషి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేసు తో కలిసి జిల్లా అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,సిడిపిఓలు,ఎంపీఎం.లతో మహిళ శక్తి పథకం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ా%రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. మహిళా శక్తి పథకంలో మైక్రో ఎంటర్ ప్రైజెస్ విభాగంలోని విభాగంలో అనుభవం ఉన్న మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా శిక్షణ అందించడంతోపాటు, వారికి అవసరమైన జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సహాయక మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేస్తూ జిల్లాలో ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందిస్తూ, క్యాంటీన్ రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు 14 రకాల రంగాల వ్యాపారాల్లో అభివృద్ధి సాధించే దిశగా అధికార యంత్రాంగం మహిళల ఎంపికతో పాటు వారికి తోడ్పాటు అందించే దిశగా అధికారుల కు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు వారు ఎంచుకున్న రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు ఈ పథకం ద్వారా అవకాశం ఉందని తెలిపారు అందుకు వారికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా అభ్యున్నతికి కృషి చేసేందుకే ఈ పథకం ద్వారా బ్యాంకు రుణాలను అందించేందుకు చర్యలు తీసుకున్నదని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సైతం మహిళా శక్తి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తమ అభిరుచికి తగిన యూనిట్లను ఎంచుకుని వ్యాపార దక్షత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొదటి విడత లబ్ధిదారులు విజయవంతంగా యూనిట్లను నడపగలిగితే, వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారని అన్నారు. ఒకే రకమైన యూనిట్లను కాకుండా, మార్కెట్ డిమాండ్, తమతమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకుని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందేందుకు జిల్లా యంత్రాంగం అందుకు పూర్తిగా సంసిద్ధంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం శ్రీనివాసరావు డిఆర్డిఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

- దయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలి.
- అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి.
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో మెదక్ జిల్లా సాయుధ దళ డి.ఎస్.పి రంగ నాయక్, ఆర్.ఐ.శైలేందర్ మెదక్ జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ల పోలీస్ పెట్రోలింగ్ వాహనాల పనితీరు,వాటి కండిషన్ ల పరిస్థితి లను తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూడయల్ 100 కాల్ గాని ప్రజల వద్ద నుండి ఏదైనా అత్యవసర ఫోన్ కాల్ వచ్చినప్పుడు పోలీస్ పెట్రో కార్ డ్రైవర్లు అత్యవసర సమయంలో ప్రజలు వినియోగించే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరి సేవలు అందించాలని, డయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అత్యవసర సమయంలో అందుబాటులో ఉండి, వాహనాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ పెట్రో కార్ అధునాతన వాహనాల పని తీరును తనిఖీ చేయడం జరిగింది. జిల్లా పరిధిలోని పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఇన్నోవా కార్లు డ్రైవింగ్ విధానం కొత్త సిస్టం ప్రకారం నడుచుకోవలెనని, వాహనం యొక్క నిర్వహణ విధానం గురించి ,ఏయిర్ బ్యాగ్స్ గురించి, బ్యాటరీ , కూలెంట్ ఆయిల్, టైర్ల లలో నింపవలసిన గాలి, నూతన వాహనాలకు ఉన్న అధునాతన సదుపాయాలు, ఏ సి నిర్వహణ, ఏదైనా సాధారణ సమస్యలు మెకానిజం సమస్యలు తలెత్తితే ఏ విధంగా ప్రాథమికంగా రిపేరు చేసుకోవాలి, ఏ సమయంలో సర్వీసింగ్ చేయించాలి, ఎలాంటి వాతావరణంలో ఏ విధమైన పద్ధతులు పాటించాలి సిబ్బందికి తెలపడం జరిగింది. వాహనాల ఇంజన్ల పనితీరును, ఏదైనా సమస్య వస్తే వెంటనే తీసుకోవాల్సిన చర్యలను గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిసి ఉండాలి అన్నారు.పోలీస్ వాహనాల డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహనం యొక్క మెకానిజం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్,మహేందర్, సాయుధ దళ డి.ఎస్.పి రంగనాయక్ ,ఆర్.ఐ. శైలేందర్ ఆర్.ఎస్.ఐ మహిపాల్ తో పాటు,యం.టి సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరువు నష్టం కేసులో లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్




"చినబాబు చిరుతిండి..25 లక్షలండి" పేరుతో అసత్య కథనంపై నారా లోకేష్ వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 29న జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి ఆయన హాజరు కానున్నారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని ఆ పత్రికకు పంపించారు. ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో పరువునష్టం దావా వేశారు.

# శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పునర్ ప్రారంభించిన తహసిల్దార్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో బుధవారం అమ్రాబాద్ తాసిల్దార్ రావూఫ్ .బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ లు బుధవారం శాశ్వత ఆధార్ కేంద్రాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆధార్ సేవలను అమ్రాబాద్ లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేరులు అడ్రస్లు మార్పు చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున ఈ సదవకాశాన్ని ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ లడ్డు యాదవ్, నరహరి, కైరత్, సర్దార్, విక్రమ్, అబ్బ కోటి, తిరుపతయ్య, నిర్వాహకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ దుర్గాపతి కుటుంబ సభ్యులకు 80,000 ఎస్పీ అందజేత.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: ఈ నెల 07.08.2024 నాడు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పీసీ నెంబర్ 1886 కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి 80,000/- రూపాయలను వారి కుటుంబ సబ్యులకు జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్,మహేందర్,చేతులమీదుగా అందియడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని వారికి అన్నీ వేళలా అండగా ఉంటామనిం అన్నారు. అలాగే దుర్గాపతికి శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. దుర్గాపతి ఉన్నతాదికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు,రివార్డులు అందుకున్నాడని అతడి సేవలను ఈ సందర్భంగా కొనియాడినారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఎస్సై రాములు విద్యార్థులకు సూచించారు. అచ్చంపేట పట్టణంలోని ప్రైవేట్ కళాశాల లో విద్యార్థులకు సైబర్ నేరాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమంలో ఎస్సై రాములు పాల్గొని విద్యార్థులకు విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ సెల్‌ఫోన్లకు వచ్చే ఓటీపీలు వాటి లింకులను ఓపెన్ చేయవద్దని. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే వెంటనే అందుబాటులో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

- ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్
- రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే 21 వాహనాలు సీజ్
- రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులపై సిద్దిపేట న్యూ బస్టాండ్ వద్ద, స్పెషల్ డ్రైవ్
- రాంగ్ సైడ్ డ్రైవింగ్ మీకు ప్రమాదకరం మరియు మీ ఎదురుగా వచ్చే వారికి మరింత ప్రమాదకరం
- రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తాం
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే తనిఖీలు
- ఒక రోడ్డు ప్రమాదంతో జీవితాన్నే మార్చేస్తుంది
- మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమే



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే 21 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల చేసే వ్యక్తికి ప్రమాదం మరియు ఎదురుగా వచ్చే వ్యక్తి కూడా చాలా ప్రమాదమని రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వివరిస్తామని హెచ్చరించారు ముందుకు వెళ్లి డివైడర్ వద్ద మలుపుకొని సరియైన మార్గంలో వెళితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి చట్ట ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 28 చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు వడియాల రవీందర్ రెడ్డి సతీమణి ఇటీవల స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి వారి కుటుంబం అందరికి మనోధైర్యాన్ని నింపారు. వారి వెంట కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగర మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గా ఇంద్రానగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీటీమ్ విధుల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దు, సమయం ఎంతో విలువైనది చదువుకు సమయానికి ప్రాముఖ్యత ఇవ్వాలి ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. కమిషనర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన మరియు ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే ఎలాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. ఒకసారి ఏదైనా తప్పు చేసి పోలీసు కేసు నమోదు అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కూడా రాదు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రెడ్డి, మరియు అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీ ఏర్పాటు కోసమే ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలో సబ్ కమిటీ ఏర్పాటు చేసి , కమిటీ రిపోర్టు ఆధారంగా ఎవరు నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రిని కలిశారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోనే ఏ,బి,సి,డి వర్గీకరణ ఉందని ఇందులో ఎటువంటి సందేహం లేదని కాంగ్రెస్ పార్టీ డిసీసీ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వర్గానికి నష్టం జరగకుండా చూసేందుకే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని అన్నారు.

## వన మహోత్సవం కృషిని అభినందిస్తూ సన్మానించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: పిచ్చుక హనుమండ్లు (విశ్రాంత ఉపాధ్యాయులు) భాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న అతను తన స్వంత ఇంటి ఆవరణలో ప్రస్తుతం 300 మొక్కలు పెంచి వాటిని సంరక్షణ చేసినందుకుగాను మరియు గత 50 సంవత్సరాలుగా తాను బోధించిన ప్రతి పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించి సంరక్షించేలా చేసినందుకుగాను తాను చేసిన కృషిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పిచ్చుక హనుమాన్లు ను సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. సురేంధర్ పాల్గొనడం జరిగినది .

# నూతన వదువరులను ఆశీర్వదించిన ఏ పి సి స్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ అధ్యక్షులు"కర్రే భరత్ కుమార్ ...



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29 ఈరోజు బోయపల్లి యాదవ భనం లో దయాపంతుల పల్లి గ్రామ వాస్తవ్యులు వనజ %డ% రమేష్ ల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో వెంకటేశం, ఎల్లయ్య ,"దాపార్థ పల్లి రాజు,కొత్త పల్లి కృష్ణ. శ్రీనివాస్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఈరోజు గౌరవ సేరి రామ్ రెడ్డి గారి నూతన గృహప్రవేశం లో పాల్గొన్న కులకచర్ల చైర్మన్ గా "కనకం మొగులయ్య గారు, బ్లాక్ అధ్యక్షులు గా "కర్రే భరత్ కుమార్...



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29 మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో కులకచర్ల గ్రామ వాస్తవ్యులు తెరాస మండల అధ్యక్షులు సేరి రామ్ రెడ్డి నూతన గృహప్రవేశం ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం రవీందర్ నాయక్ వెంకటేశం ఎల్లయ్య మాక్బుల్. వెంకటయ్య. వెంకట్రాములు. అశోక్ బాబు, ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకట్రాములు, కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

# విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీరాఘవేందర్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29 దోమ మండలం ,బ్రాహ్మణపల్లి గ్రామంలో బోయ సోదరుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపద పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది తర్వాతబోయ సోదరులను సన్మానించడం జరిగింది...

# జర్నలిస్ట్ అస్క రాజును పరామర్శించిన వ్యాపార వేత్తలు చింత రాజు,కూర వేణు



దుబ్బాక:ఆగస్టు28,(తెలంగాణ కెరటం) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దిశా దినపత్రిక దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ అస్క రాజు ను మంగళవారం రోజున తన స్వగ్రామమైన దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలో తన నివాసంలో వ్యాపార వేత్తలు చింత రాజు, కూర వేణు పరామర్శించి.ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మన ధైర్యాన్ని కల్పించారు.తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని రాజుకు అందజేశారు. అస్క రాజు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబానికి 75 కిలోల బియ్యం ఆర్థిక సహాయం



దుబ్బాక:ఆగస్టు28,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో జింక భూమవ్వ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించినారు. మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ కరికే శ్రీనివాస్ 50 కిలోల బియ్యం మరియు మాజీ ఉపసర్పంచ్ మిద్దె జాన్సన్ నర్సింహులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కరికె శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కరికే రాములు,గ్రామ మాజీ ఉపసర్పంచ్ (మిద్దె జాన్సన్ హాలియాస్ నర్సింహులు), బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ జింక సంజీవ్,జింక కనకయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కు ఆంజనేయులు యాదవ్. బిజెపి నాయకులు రేపాక దేవి రెడ్డిమాజీ వార్డ్ మెంబర్ మ్యాదరిస్వామి, కనుకయ్య,చంద్రయ్య,సిద్ధి రాములు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా యువజ్యోతి స్పోర్ట్స్ అకాడమీ సత్యనారాయణ జట్టుకు బహుమతులు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం లోని కాలేజీ గ్రౌండ్ ఆవరణలో జాతీయ క్రీడ దినోత్సవము సందర్భముగ యువజ్యోతి స్పోర్ట్స్ అకాడమీ బొంతల సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో జరిగిన ఫుట్బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు బహుమతి బహుకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. యువకులు ధ్యాంచంద్ ని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్ళాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి కిట్లు, యూనిఫాం, షూస్, ఫుట్ బాల్, ప్రైజులు అందించిన మైనంపల్లి రోహిత్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏసుగారి రమేష్ రెడ్డి, అల్లాడి వెంకటేష్, రెవెల్లి వినయ్ సాగర్, చిలుక స్వామి,బైరం కుమార్, సుంకోజి దామోదర్, యోగెన్దర్, కమల్, చింతల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన ఫోను తిరిగి అప్పగించిన వన్ టౌన్ ఎస్ఐ




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి లిపోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, అఖిల్ అనే వ్యక్తి సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %ఝఝ.ఛఎఅతీ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట %×% టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది

# బదిలీపై వచ్చిన జిల్లా సహకార అధికారి బి.మమత



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: హైదరాబాద్ టి ఎస్ మార్క్ ఫీడ్ ఆఫీస్ నుండి బదిలీపై నూతనంగా జిల్లా సహకార అధికారిగా నియమించబడిన బి.మమత బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ కలిసి పుష్పగుచ్చం అందించారు. తదనంతరం తన కార్యాలయంలో జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు చేపట్టినారు.

# ఆర్థో హెల్త్ క్యాంప నుసద్వినియోగం చేసుకోవాలి



ఆగస్టు 28 తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగష్టు28) కోస్గి మండల కేంద్రంలో కమిట్ మెంట్ సంస్థ మరియు కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 29 న నిర్వహించే ఆర్థో హెల్త్ క్యాంప్ను సద్వినియోగం చేసుకోవాలని సిఆర్పి రాధా ఒక ప్రకటనలో తెలిపారు. ఎముకల సమస్యలు ఉన్న వారు గురువారం కోస్గి లోని మార్కెట్ యాడ్ ఆవరణలో ఉదయం 11 గంటలకు చికిత్స పొందాలని కోరారు. ఈ శిబిరానికి వెళ్లే వారు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆమె తెలిపారు. ఈ ఉచిత క్యాంపుకు వెళ్లానుకున్న వారు ఈ నంబర్ 63007 61040 ను సంప్రదించాలని కోరారు...

# 24 వార్డు పనులు మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 29 ఈరోజు తాండూర్ లో వార్డు నెంబర్ 24 లో డ్రెయిన్ పనిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ . కో ఆప్షన్ మేంబర్ వెంకట్ రాములు కేటాయించిన మున్సిపల్ బడ్జెట్ సహకారంతో నర్సింలు,ఇంటి ముందు డ్రైన్ పనిని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్,కౌన్సిల్ సాహుశ్రీలత లక్ష్మీకాంత్,కో ఆప్షన్ నెంబర్ వెంకటరమణ కాలనీవాసులు పాల్గొని వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది..

# నూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా నమోదు అనేది నియంత్ర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించడం మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్డీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కిరణ్, మహమ్మద్ సర్వర్, బిజెపి పార్టీ నుండి వేణు, సంతోష్ రెడ్డి, ఏఐఎంఐఎం జఫర్ ఖాన్, టిడిపి కసిమాలి, బీఎస్పీ హరిలాల్, ఆమ్ ఆద్మీ పార్టీ లాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న మహిళ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన కానూరు లక్ష్మి 42, సంవత్సరాలు అనే మహిళ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుందని మోర్తాడ్ ఎస్సై, భూపల్లి విక్రమ్ బుధవారం రోజున విలేకరుల సమావేశంలో తెలిపారు. కానూరు లక్ష్మి అప్పుల బాధ భరించలేక మనస్థాపం చెంది గత ఐదు రోజుల క్రితం ఉదయం పూట ఇంటి నుండి వెళ్లి ధర్మోరా గ్రామ శివారులో గల చిన్న వాగునీటిలో పడి ఆత్మహత్య చేసుకొందని ఎస్.ఐ. తెలిపారు. బుధవారం రోజు ఉదయం ధర్మోరా పెద్దవాగు లో గల బ్రిడ్జి దగ్గర శవం బయటకు తేలిందని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు మోర్తాడ్ ఎస్సై, భూపల్లి విక్రమ్ తెలిపారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి హెడ్మాస్టర్లు కృషి చేయాలి.






తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి ఎం శ్రీ తో అన్ని రకాల అభివృద్ధి చేయుడానికి జిల్లాలో మొదటి విడత 12 పాఠశాలలు,రెండవ విడత ఏడు పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక కాబడ్డాయని తెలిపారు. ఈ పాఠశాలలను ఆరు సంవత్సరాల లో విడతలవారీగా అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ప్రధానోపాధ్యాయులు వార్షిక ప్రణాళిక తయారు చేసుకుని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి. ఈ. ఓ.ఎండి ఘనీ, ఎస్వోలు శ్రీనివాస్, విద్యాసాగర్, రాజేందర్ ,పద్మనాళిని, నాగార్జున రెడ్డి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం పెట్టాలంటే ఇవి తప్పనిసరిగా పాటించాల్సిందే...!



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 28 : సిద్దిపేట డివిజన్ లోని వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు %ట్ట్రజూం://షష్.ంజూశ్రీశ్రీఅషెవ.స్త్రశీజ.ఱఅ% సైట్లో అప్లై చేసుకోవాలని సిద్దిపేట డివిజన్ ఏసీపీ జి. మధు సూచించారు. రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ/ ఎస్ఐ గారి వద్ద నుండి సమాచారం తెలుసుకోగలరని తెలిపారు. గణేశుడిని/ వినాయకుని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు 1. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి. 2. కరెంట్ కనెక్షన్ కోసం %ఱణ% అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. 3. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. 4. %ఱజ్%లకు అనుమతి లేదు. 5. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి. 6. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు. 7. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలి. 8. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. 9. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. 10. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో భిన్నత్వంలో, ఏకత్వం లాగా పండుగ జరుపుకోవాలని ఏసీపీ మధు సూచించారు.

# వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విధులు నిర్వహించే డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు ఎంతమంది ఉన్నారని, వారు ఎన్ని, రోజులు ? ఏ ఏ సమయాలలో విధులు నిర్వహిస్తున్నారని అక్కడి వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. అయితే ఆసుపత్రికి వచ్చిన మంగమ్మ అనే మహిళ మందులు ఇక్కడ ఇవ్వకుండా బయటకి రాస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, స్పందించిన కలెక్టర్ ఆసుపత్రిలో ఉన్న మందుల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా ముందుగానే అవసరమైన మందుల ఇండెంట్ ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. ఆసుపత్రికి తల్లి సాయంతో వచ్చిన వరుణ్ అనే దివ్యాంగునితో కలెక్టర్ మాట్లాడారు. ఏం చదువుతున్నావని అడగగా వరుణ్ తల్లి నర్సరీ అని చెప్పడంతో కలెక్టర్ ఒకింత ఆశ్చర్యానికిలోనై వయసు పెద్దగా ఉన్నట్లు ఉంది ఇప్పుడు నర్సరీ చదవడం ఏమిటని తల్లిని ప్రశ్నించడంతో వైకల్యం కారణంగా తన కొడుకును బడికి పంపించడం కుదరలేదని తెలిపింది. కాలి గాయం వల్ల జ్వరం బారిన పడిన వరుణ్ ని పరీక్షించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అక్కడి వైద్యుడు క్రాంతి కుమార్ కు సూచించారు. అనంతరం ఆమె ఆస్పత్రిలోని ల్యాబ్ కు వెళ్లి ల్యాబ్ లో ఏ ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారని టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో చివరగా కలెక్టర్ ను కలిసిన కొంత మంది యువకులు మద్దూరులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చాలా సమస్యలు ఉన్నాయని, విద్యార్థులు ఇరుకు గదులలో చదువులు కొనసాగిస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అలాగే మద్దూర్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాల లోనూ చాలా సమస్యలు ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. మద్దూర్ ఉపాధి హామీ కార్యాలయంలో ఉదయం 11 గంటలు దాటినా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయని మరో యువకుడు తన సెల్ ఫోన్ లో తీసిన చిత్రాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పై ఫిర్యాదులన్నిటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

## ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదవాలి

**- జిల్లా మైనార్టీ అధికారి ఎం ఏ. రషీద్.**



తెలంగాణ కలెక్టర్ నారాయణపేట ప్రతినిధి. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష సాధనకు కష్టపడి చదవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ అధికారి ఎం.ఏ.రషీద్ అన్నారు. బుధవారం తెలంగాణ మైనారిటీ స్కూల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం విరివిగా మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ ఖాన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా చర్యలకు అన్ని వర్గాల మద్దతు...

**- హైడ్రా చట్టాన్ని జిల్లా కేంద్రాలలో, పట్టణాలలో చేపట్టాలి...**

**- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 28 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా చట్టం సాహసోపేతమైన చర్య అని తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ కొనియాడారు. చిగురుమామిడి మండల కేంద్రములో పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలను ప్రభుత్వ భూములను దురాక్రమణ చేసిన భూ కబ్జాదారుల అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపడం పట్ల అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.ప్రకృతిని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం పట్ల పర్యావరణ పరిరక్షకులు హర్షం వెలిబుచ్చుతున్నారు. హైద్రాబాద్ నగరం ఏ చిన్న వర్షానికైనా రోడ్లన్నీ జల మయమై చెరువులను తలపిస్తున్నాయాన్నారు. చెరువులు అన్యాక్రాంతం కాకుంటే హైద్రాబాద్ కు ఈ దుస్థితి పట్టేది కాదన్నారు.ఇది కేవలం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే కాకుండా రాష్టంలోని జిల్లా కేంద్రాలకు, పట్టణ ప్రాంతాలకు కూడా హైడ్రా చర్యలను విస్తరింప జేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొట్లాది విలువ చేసే భూములను అప్పనంగా కాజేసిన భూములను పరిరక్షించి, రాష్ట్ర సంపదను కాపాడడాన్ని రాజకీయ పార్టీల నాయకులందరు ఆహ్వానించాలన్నారు. గతములో రాష్ట్రం ఏర్పడితే అక్రమ కట్టడాలన్నింటిని వెయ్యి నాగళ్ళతో దున్నుతామని ప్రగల్బాలు పలికిన నాయకులే గత 10 ఏళ్లలో భూములను కాజేశారన్నారు. రేవంత్ రెడ్డి చేపడుతున్న హైడ్రా చట్టానికి ప్రతి పక్షాల నాయకులు మద్దతు ప్రకటించాలని, ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని హితవు పలికారు.

## అమెరికాలో దోమకాటుతో వైరస్.. పలు ప్రాంతాల్లో లాక్‌డౌన్!

అమెరికాలో దోమ కాటు కారణంగా 'ఈస్టర్న్ ఈక్విన్ ఎన్సెఫాలిటిస్' అనే వైరస్ సోకి ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆ దేశ యంత్రాంగం అప్రమత్తమైంది. మసాచుసెట్స్, వెర్మాంట్ తదితర ప్రాంతాల్లో అనధికార లాక్‌డౌన్ అమలు చేస్తున్నారు. పార్కులు, బహిరంగ కార్యక్రమాలపై నిషేధం విధించారు.

దీంతో హెలికాప్టర్ల ద్వారా మందులు పిచికారీ చేస్తున్నారు. ఈ వైరస్ సోకిన వారిలో జ్వరం, విరేచనాలు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ కి వ్యాక్సిన్ లేదని సమాచారం.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి,ఆగస్ట్ 28 ప్రభుత్వాసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యుడు గన్నారపు శంకర్ అన్నారు, బుధవారం మండలంలోని మెటపల్లి ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులు, వారి కుటుంసభ్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు విస్తరిస్తున్నాయని, వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామాల్లో పర్యటించి జ్వరపీడితుల వివరాలను సేకరించి వారికి వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు, ఇక గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్, పారిశుధ్యం వేగవంతం చేయాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.

- డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి.
- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు మెరుగైన చికిత్సలు జరగాలి.
- రోగులకు టెస్టులు త్వరగా చేసి, టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి.
- రోగులకు సీజనల్ వ్యాధుల టెస్టులు త్వరగా చేయడం ద్వారా వ్యాధులను ముందే గుర్తించవచ్చు .
- సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి వైద్యులు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లాలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ, ప్రబలకుండా వ్యాధుల పటిష్ట నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులు అప్రమత్తం గా ఉండాలని. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ వహించాలని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియాతో ఎవరూ చనిపోకూడదని ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డ్రై-డే యొక్క లక్ష్యం గురించి వివరిస్తూ, ప్రతి శుక్రవారం ఇంటి స్థాయిలో మూడు గంటల పాటు పాత్రలు, పాత్రలు, నీటి ట్యాంకులు ఖాళీ మరియు డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం మరియు నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం మరియు డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించడం. జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వాన కాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే మెరుగైన వైద్య సేవలు అందించి, విష జ్వరాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత వైద్యులపై ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికల ఆరోగ్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆసుపత్రుల వారీగా సమీక్షించిన కలెక్టర్ ఏ ఆసుపత్రిలో ఏమైనా డెంగ్యూ కేసులు నమోదయ్యాయ అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి మెడికల్ అధికారి తమ పరిధిలో పూర్తిస్థాయి సమగ్ర సమాచారాలతో ఉండాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులను తప్పనిసరిగా డిఎంహెచ్ఓ తనిఖీ చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రుల్లో నిర్వహించే వైద్య విషయాలను తనిఖీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, వైద్యులు ఉండడం లేదనే సమాచారం తనకు వస్తుందని, ప్రజలకు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అత్యవసర సేవలకు వినియోగించే 102, 108 సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర పరిస్థితుల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవల అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా వైద్యులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పుల విషయంలో జాగ్రత్తలు వహిస్తూ బాలింతలు శిశుల పట్ల మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్పులు జరిగేలా వైద్యులు ఆ విధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ హోమ్ తనిఖీ చేసిన జిల్లా జడ్జి

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. బుధవారం నారాయణపేట పట్టణంలోని బోరం బావి తగ్గారా ఉన్న చిల్డ్రన్స్ హోమ్ నీ సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ అకస్మాత్తుగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్ లో అందరు హోమ్ లో ఉన్నారా ఆజరు పట్టికను పరిశీలించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను తెలుసుకున్నారు. హోమ్ లో పనిచేస్తున్న స్టాఫ్ మెంబర్స్ డైలీ వస్తున్నారా ఆజరుపట్టికను, వాళ్ళ డ్యూటీస్ కరెక్ట్ చేస్తున్నారా అటెండెన్స్ రిజిస్టర్లు చూసారు . దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, చైల్డ్ మూవ్మెంట్ రిజిస్టట్, చిల్డ్రన్స్ ని ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము తల్లిదండ్రులకి మరియు సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా రిజిస్టర్ తనిఖీ చేసారు. తల్లిదండ్రుల తో పర్మిషన్ మరియు సంతకాలు తీసుకుంటున్నారా అని తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్ సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టటర్స్ వ్రాయాలి అన్నారు. స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలి, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా చూసారు.చిల్డ్రన్స్ కీ ఆహార దిన పట్టికను అడిగి తెలుసుకున్నారు గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అడిగారు, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఇది వాన కాలం గనుక పిల్లలకి ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు. చిల్డ్రన్స్ కి ఇలాంటివి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బం దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచి సొంత ఇంటి లాగా చూసుకోవాలని పని చేసే సిబ్బందికి ఆదేశంశారు.

ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్ లో మాట్లాడుతూ చిల్డ్రన్స్ కి టైం కి నోటుబుక్కులు ఇస్తున్నారా చదివే బుక్కులు ఇస్తున్నారా ప్రతి ఒక్కరు స్కూల్ కి వెళ్తున్నారా అని అడిగారు . న్యాయమూర్తి గారు సొంత పిల్లల మాదిరిగా వల్ల హోంవర్క్ బుక్కులు, చూశారు. చిల్డ్రన్స్ బాగా చదువుతున్నారా అడిగి తెలుసుకున్నారు. పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, మరియు పెయింటింగ్ చూసి చిల్డ్రన్స్ ని అభినందించారు. సిబ్బందితో మాట్లాడుతూ స్టూడెంట్స్ కి చదువుతోపాటు అన్ని విధాల ఆట పోటీలు డాన్స్ ఇతర సంబంధించినవి నేర్పించమని ఈ చిల్డ్రన్స్ హోమ్ లో ఉన్న ప్రతి ప్రతి విద్యార్థినీ మన సొంత పిల్లలు మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# కస్టమర్ తో దురుసుగా ప్రవర్తించిన నారాయణపేట విద్యుత్ శాఖ ఏ ఈ సాయినాథ్ రెడ్డి

- అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి.
- ప్రజాసంఘాలు డిమాండ్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట మండలం విద్యుత్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న నారాయణపేట విద్యుత్ శాఖ ఏ ఈ సాయినాథ్ రెడ్డి కోటకొండ గ్రామానికి చెందిన కస్టమర్తో అతిగా ప్రవర్తించడమే కాకుండా విద్యుత్ కలెక్షన్ తొలగించడం జరిగింది. కస్టమర్ నేను హైదరాబాద్ హాస్పిటల్ లో ఉన్న వచ్చిన తర్వాత బిల్లు కడతాను. కేవలం ఒక నెల బిల్లు ద్యూ ఉంది రేపు వచ్చిన తర్వాత కడతాను అంటే వినకుండా తనకు సంబంధించిన విద్యుత్ కలెక్షన్ ను తొలగించి వెళ్ళాడు. అక్రమ కలక్షన్లు ఎన్నో ఉన్నాయి అవన్నీ పట్టించుకోకుండా కేవలం ఇక్కడ రెగ్యులర్ బిల్లు కడుతున్న వారితో అతిగా ప్రవర్తించి ఇలా విద్యుత్ని తొలగించడం జరిగింది. కాబట్టి ఇలాంటి వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలి.

ఇలాంటి వ్యక్తులు అక్రమ కలెక్షన్లు మీద దృష్టి పెట్టకుండా. రెగ్యులర్గా విద్యుత్ బిల్లు చెల్లించే వారి మీద రుబాబ్ గిరి చేయించడం కాదు! అని సక్రమంగా విధులు నిర్వహించాలని కస్టమర్ ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదుపై ప్రత్యేక సమీక్ష



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి అధ్యక్షతన మండల బిజెపి కార్యకర్తల ప్రత్యేక సమావేశం, బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమం పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. బిజెపి పార్టీ సమావేశానికి, బిజెపి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు మల్కన్న గారి మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు అనంతరం నాయకులను, కార్యకర్తలను,ఉద్దేశించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు, మహిళలకు, దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలకు అమలు చేస్తున్న 29, పథకాలపై ప్రజలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. బిజెపి పార్టీ సభ్యత్వం నమోదుపై మల్కన్న గారి మోహన్ పలు సూచనలు, సలహాలను క్షుణంగా వివరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్, ఉపాధ్యక్షులు కొండ గణశ్యామ్, శక్తి కేంద్రాల ఇన్చార్జి నాయకులు అయోధ్య నరసయ్య, గడ్డం శ్రీనివాస్, గంగేశ్వర్, విట్టల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ ఏ.డి.ఏ గా ఆర్ .కె శ్రీనివాసరాజు బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 : నిజామాబాద్ జిల్లా భీంగల్ ఏ.డి.ఏ గా ఆర్. కె. శ్రీనివాసరాజు బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. భీంగల్ ఏ. డి.ఏ. గా విధులు నిర్వర్తించిన కె. మల్లయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా, నూతనంగా వచ్చిన భీంగల్ ఏ. డి. ఏ శ్రీనివాస్ రాజుకు, బదిలీపై వెళ్తున్న భీంగల్ ఏ. డి. ఏ. గా విధులు నిర్వర్తించిన మల్లయ్య, భీంగల్ మండల పరిధిలోని మోర్తాడ్ మండల ఏ.వో. హరీష్ ,కమ్మర్పల్లి ఏ.వో. రమ్యశ్రీ, బాల్కొండ మండల ఏ.వో. లావణ్య, ఆయా మండలాల ఏ.ఈ.వోలు కే. రంజిత్, మహేష్, లక్ పతి, ఆయా మండలాల్లోని, గ్రామాల్లోని, సీడ్స్ దుకాణ దారులు, రైతులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరాజును, ఏడు సంవత్సరాలుగా భీంగల్ ఏ డి ఏ గా విధులు నిర్వర్తించిన మల్లయ్యను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ శాఖఅధికారులు మాట్లాడుతూ భీంగల్ ఏ డి ఏ మల్లయ్య నిత్యం అటు రైతులకు, ఇటు వ్యవసాయ శాఖ అధికారులకు అందుబాటులో నిత్యం ఉంటూ పలు పంటలపై సలహాలు, సూచనలు, అందిస్తూ ప్రేమ భావంతో సేవలందించారని వారు కొనియాడారు. నూతనంగా భీంగల్ ఏడీఏగా వచ్చిన శ్రీనివాసరాజు సైతం రైతులకు, వ్యవసాయ శాఖఅధికారులకు అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓ లు, రైతులు కోరారు.

# మ్యూజియంలో 3500 ఏళ్ల క్రితం నాటి మట్టిపాత్రను పగులగొట్టిన చిన్నారి

గాజాలో ఓ మ్యూజియంలో ఉన్న 3500 ఏళ్ల క్రితం నాటి మట్టి కుండను.. విజిట్కు వచ్చిన ఓ చిన్నారి పగలగొట్టేశాడు. ఈ ఘటన ఇజ్రాయిల్లోని హైఫా పట్టణంలో ఉన్న హెచ్ మ్యూజియంలో చోటుచేసుకున్నది. ఆ అరుదైన మట్టిపాత్ర 2200 నుంచి 1500 బీసీ కాలానికి చెంది ఉంటుందని అంచనా వేస్తున్నారు. బ్రాంజ్ ఏజ్కు చెందిన ఆ పాత్రను.. విజిటర్స్ చూసేందుకు మ్యూజియం ఎంట్రెన్స్ వద్ద అమర్చడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.

# రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయలు రైతుల రుణమాఫీ చేయాలి





తెలంగాణా కెరటం నారాయణపేట ప్రతినిధి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం( ఏఐపీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రాము అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో " ధర్నా "నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐపీకేఎస్. జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వాయించగా (ఏఐపీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాము ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి ,సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర రైతాంగాన్ని రుణ విముక్తుల్ని చేయుటకు రైతాంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతు రుణమాఫీలో అనేక ఆంక్షలు పెట్టి దాదాపు 4168892 రైతులు దాదాపు 31 వేల కోట్ల రుణాన్ని పొంది ఉన్నారని ఆగస్టు 15 నాటికి రాష్ట్ర రైతాంగ రుణాన్ని మొత్తం మాఫీ చేస్తామని చెప్పి అనేక ఆంక్షలు విధిస్తూ ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ,ఇతర మంత్రులు ప్రకటనలు చూస్తుంటే అంతు పొంతు లేకుండా వివిధ వ్యత్యాసాల తోటి ప్రకటనలు ఇస్తూ రాష్ట్ర రైతాంగాన్ని గందరగోళపరుస్తు నరన్నారు. ప్రస్తుతం 22 లక్షల రైతులకు 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేయడం జరిగిందన్నారు సగం మంది రైతులకు మాఫీ చేసి మొత్తం మాఫీ చేసినట్టుగా ప్రచారం కొనసాగిస్తూ రుణమాఫీ కానీ రైతులు అయోమయానికి గురై ప్రభుత్వం లోపాన్ని గుర్తిస్తూ ఆందోళనలు చేస్తూ ప్రశ్నించే రైతులపై ఖమ్మంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క కోపోద్రిక్తులవుతున్నారన్నారు ఇది తగిన విధానం కాదన్నారు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగోదు- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు కాబట్టి రాష్ట్ర రైతాంగాన్ని కి ఇచ్చిన మాట ప్రకారం 4168892 మంది రైతులకు మొత్తం రుణమాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు అదే రకంగా రైతాంగానికి రైతు భరోసా అందించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు ఖరీఫ్ సీజన్లో పండించే రైతాంగ పంటలన్నిటికీ బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతు సమస్యలను పరిష్కరించాలి రైతు లేనిదే రాజ్యం లేదు, బొజ్జం లేదు అందరికీ ఆహారం పండించాలంటే రైతు నిలబెట్టాలి అందుకు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటితో పాటు అన్ని విధాలా తోడ్పాటు అందించాలి లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(%ూఖూ%) జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి ,కృష్ణ , సహాయ కార్యదర్శి కొండ. నర్సింలు ,బి నారాయణ ,బాలకృష్ణ చంద్రాములు ,వై రాజు ,తాయప్ప , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ,జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకట్ రాములు ,చెన్నప్ప ,హాజిమలాంగ్ ఐ ఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు ,అరుణోదయ జిల్లా అధ్యక్షులు రాములు ,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ ,పివైఎల్ నాయకులు బాలు తోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వ్యాపారాలకు అనుకూల ప్రాంతం గజ్వేల్

- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి
- రేబియన్ మండి బిర్యాని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 28, గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపం లో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియన్ మండి బిర్యాని సెంటర్ ను బుదవారం రోజు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని,యువత అన్ని రంగాల్లో రాణించడంతో పాటు వ్యాపార రంగంలో కూడా ముందు వరుసలో ఉండాలని అన్నారు.బిర్యానీ సెంటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వినియోగ దారుల మన్నన పొందుతూ నాణ్యమైన వస్తువులతో హొటల్ నడిపించి,హొటల్ మంచి గుర్తింపు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు,సీనియర్ నాయకులు సమీర్,జంగం రమేష్ గౌడ్,వంటేరు కొండల్ రెడ్డి,వంటేరు వెంకట్ రెడ్డి,వంటేరు మల్లారెడ్డి,గాడిపల్లి శ్రీనివాస్,సంగేపు కన్నా,ప్రవీణ్,కప్ప భాస్కర్,చిటుకుల శివారెడ్డి,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరులో ఘనంగా బీరప్ప బోనాలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 28: చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కురుమ కులస్తుల కుల దైవమైన బీరప్ప, గొల్ల కులస్తుల దైవమైన చౌడలమ్మ దేవతల బోనాల పండుగ బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు బోనమెత్తి ఊరు పురవీధుల నుండి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు.

# వై ఆర్ జీ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: దోమకొండ. వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో దోమకొండలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. దోమకొండ సీ హెచ్ సీ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు తీవ్రమైతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం డీ ఆర్ పీ సుధాకర్ మాట్లాడుతూ... హెచ్ఐవి, టీబీ, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. అవగాహన, జాగ్రత్తలతోనే హెచ్ఐవి, టిబి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో 60 మందికి రక్త పరీక్షలు చేశారు. పలువురికి స్థానిక పల్లె దావఖానాలో మందులను అందించారు. కార్యక్రమంలో పీ హెచ్ సీ వైద్యురాలు భానుప్రియ, పల్లె దావఖాన ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, లింకు వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు బాలకిషన్, శివరాం, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీకై దరఖాస్తులు చేసుకున్న రైతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తాం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, బాల్కొండ మండలాల్లోని రైతు రుణమాఫీ వర్తించని రైతులు, వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకుంటే రైతుల ఇంటికి స్వయంగా వెళ్లి వారి కుటుంబ వివరాలను సైతం సేకరించేందుకు వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాల్లోని రుణమాఫీ కానీ ప్రతి రైతు కుటుంబాలను సందర్శించి వివరాలు సేకరించేందుకు వ్యవసాయ అధికారులకు సహకరించాలని మోర్తాడ్, బాల్కొండ ఏ.వో. వ్యవసాయ శాఖ అధికారులు హరీష్, లావణ్యలు కోరారు. మండలాల్లోని ఆయా గ్రామాల లో రుణమాఫీ కానీ రైతులను దరఖాస్తు చేసుకోవాలని రైతులకు వివరించడం జరుగుతుందని అంతేకాకుండా రైతు రుణమాఫీ వర్తించని రైతులు దరఖాస్తు చేసుకున్నవారు, వారి ఇంటికి స్వయంగా వ్యవసాయ అధికారులు వెళ్లి పూర్తిస్థాయి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, రైతు భరోసా యాప్లో వ్యవసాయ అధికారులతో పాటు డౌన్లోడ్ చేయవలసి వస్తుందని, గ్రామాల్లోని రైతుల ఇంటికి వచ్చే వ్యవసాయ శాఖ అధికారులకు రుణమాఫీ వర్తించని రైతులు సహకరించాలని మోర్తాడ్, బాల్కొండ మండలాల వ్యవసాయ అధికారులు హరీష్, లావణ్యలు కోరారు.

# రుణమాఫీ కానీ రైతులు అందుబాటులో ఉండాలి

- .రేషన్ కార్డు లేని రైతుల.
- కుటుంబ సభ్యుల నిర్ధారణ
- ఏవో శ్వేతా కుమారి



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ ఆగస్టు 28 మెదక్ జిల్లా కుల్చారం మండలం లోని రైతులకు రైతు రుణమాఫీ లో భాగంగా28/08/2024నుండి 06/09/2024 వరకు ప్రతి గ్రామంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని రైతులు తమ కుటుంబ సభ్యుల నిర్ధారణ(రేషన్ కార్డు లేని రైతుల )కోసం మీ మండల వ్యవసాయ అధికారి (ఏ ఓ ) మరియు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) మీ గ్రామానికి వస్తారు లిస్ట్ లో పేర్లు ఉన్న రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం వేచి ఉన్న రైతులు మీ గ్రామం లో మీ కుటుంబ సభ్యుల తో వేచి ఉండగలరు మీ గ్రామానికి అధికారులు ఎప్పుడు వస్తారు అనేది వ్యవసాయ విస్తరణ అధికారి మీ గ్రామానికి అధికారులు వచ్చే, ఒక రోజు ముందుగానే తెలియచేస్తారు కావున దీని కోసం మండల వ్యవసాయ ఆఫీసు కి కానీ సంబంధించిన రైతు వేదిక కి కానీ వెళ్ళవలసిన అవసరం లేదు అని దీని కోసం కావలిసినవి పత్రాలను అధికారికి చూపించవలసిన అవసరం ఉంటుందని ఏవో శ్వేత కుమారి తెలిపారు. 1.పంటల లోన్ ఉన్న రైతుల ఆధార్ కార్డు 2. కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు, 3 అప్లికేషన్ ఫారం 4 కుటుంబ సభ్యులు గ్రామాల్లో ఉండాలిపైన తెలిపిన ఆధారాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలి తెలిపారు

# హుస్నాబాద్ అధునాతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తా



హుస్నాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ కెరటం ప్రతినిధి) హుస్నాబాద్ పట్టణంలో త్వరలో మెట్రోపాలిటన్ నగరాల మాదిరి అధునాతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డా.రియాజ్ తెలిపారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డా.రియాజ్ పాల్గొన్నారు. అంతకు ముందు నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో హుస్నాబాద్ లో నిర్మితమవుతున్న గ్రంథాలయం సిద్దిపేట జిల్లాకు తలమానికంగా ఉండేవిధంగా, యువకులకు విజ్ఞానాన్ని అందించే దిశగా అదనపు నిధులను కేటాయించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ సమాజాన్ని జ్ఞాన సమాజంగా మార్చాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ కు అనుగుణంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను నిరుద్యోగులకు అందుబాటులో ఉంచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ ప్రాంతం చైతన్యవంతమైనది. తెలంగాణ ఉద్యమకారుడైన పొన్నం ప్రభాకర్ ను అక్కున చేర్చుకొని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రి స్థానంలో నిలిపిన ఘనత హుస్నాబాద్ ప్రజలదని కొనియాడారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గా తొలిసారి హుస్నాబాద్ కు విచ్చేసిన ప్రొఫెసర్ డా.రియాజ్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమటి సత్యనారాయణ, వడ్డేపల్లి వెంకటరమణ, మడప యాదవ రెడ్డి, రమేష్, పూదరి హరీష్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త సంబంధీకుల భవిష్యత్తు కోసం విదేశాల్లో నానా కష్టాలు

పొట్ట చేతపట్టుకొని కువైట్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఖతార్, ఒమన్, యూఏఈకి వలస వెళ్లినవారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అధికంగా ఉన్నారు. వీరిలో 90 శాతం మంది నైపుణ్యం లేని కార్మికులుగా అక్కడ పనులకు కుదిరిన వారే. అప్పులు చేసి మరీ వెళ్లి.. పరిస్థితులు తలకిందులైనా తిరిగి రాలేక అక్కడే బతుకు వెళ్లదీస్తున్నారు. కుటుంబ సభ్యుల ఆప్యాయతలకు దూరమై.. అర్ధాకలితో నెట్టుకొస్తున్నారు. రక్త సంబంధీకుల భవిష్యత్తు కోసం అక్కడ నానా కష్టాలు పడుతున్నారు.

# భగవద్గీతే హిందువులకు మార్గదర్శకం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 28: శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీతే హిందువులకు మార్గదర్శకమని స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషాచార్యులు, రాజు స్వాములు అన్నారు. శ్రీకృష్ణుడు జన్మించిన నక్షత్రం ఆధారంగా వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి వరకు ఘనంగా జరిగాయి. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, పంచసూక్త పంచామృతాభిషేకం,అవతార విశిష్ట వైభవం, తనియ విన్నపం, ఉయ్యాల లాలి జోల పాటలు, భజన కార్యక్రమాలు అర్ధరాత్రి 11 గంటల వరకు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సరోజిని,పద్మ,అనురాధ,ప్రేమ, గీతా గోవర్ధన్, అల్లాడి ఆండాలు జగదీశ్వర్, తడక లింగమూర్తి, హరిణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో దోమల బెడదనుండి:ప్రజలందరూ జాగ్రత్త



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29 వర్షాల కారణంగా టైఫాయిడ్ మలేలియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి దోమల నియంత్రణ గురించి గ్రామపంచాయతీ నుండి దోమల స్ప్రే ఏర్పాటు చేయాలని ఇండ్ల మధ్య కాళీ ప్రదేశంలో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇంటి చుట్టుముట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి ఇంటి చుట్టుముతో ఉన్న తెలియని వాళ్ళు చెత్త వేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలందరికీ వివిధ వ్యాధుల నుండి ప్రజల అనారోగ్యం గురవుతున్నారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ జ్వరం ఏడ్స్ ఏజిప్తి దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది, ఇది %ా% నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తుంది . (బక్కెట్లు, డ్రమ్ములు, పూల -కుండలు, బావులు మరియు చెట్ల్ న రంధ్రాలు వంటివి). దోమ కుట్టిన తరువాత డెంగ్యూ జ్వరం అభివృద్ధిచెందడానికి నాలుగు నుండి ఏడు రోజులు పడుతుంది. డెంగ్యూ జ్వరం అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, తక్కువ ప్లేట్ లెట్ కౌంట్ మరియు హైపర్ సెన్సిటివిటీ ద్వారా వర్గీకరించబడుతుందిమోత్కూర్ వెంకటేష్ సోషల్ మీడియా కన్వీనర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెలియజేయడం జరుగుతుంది...

## రిటైర్డ్ ఎంఈఓ రామస్వామి గౌడ్ సేవలు మరువలేనివి




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 28: రిటైర్డ్ ఎంఈఓ ఆకునూరు వాస్తవ్యుడు తుంగ రామస్వామి గౌడ్ సేవలు మరువలేనివని చేర్యాల మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. రామస్వామి దశదినకర్మ కార్యక్రమం ఆయన స్వగ్రామమైన ఆకునూరు గ్రామములో బుధవారం జరగగా శ్రీధర్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పదవిలో ఉన్న సమయంలో ఎంతోమందికి ఎనలేని సేవ చేసిన మహనీయుడు రామస్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగోలు చంటి, బిఆర్ఎస్ నాయకుడు చేతిరెడ్డి సందీప్ రెడ్డి,అవుశర్ల కిషోర్, ఉట్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి గురుదత్త పీఠం ఆధ్వర్యంలో నేటి నుండి ఐదు రోజులపాటు





తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి : ఆగస్టు 28 దౌల్తాబాద్ దక్షిణ కాశి మహా కైలాస ఈశ్వర పుణ్యభూమిలో కోటి పార్థివ శివలింగ ప్రతిష్టాపన మహా యజ్ఞానికి తెలంగాణ ప్రజలు పునీతులు కాగలరని చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ భక్తులకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ మండలం దొమ్మాట గాజులపల్లి గ్రామాలలో వెలసిల్లిన శ్రీ కైలాసశ్వర ఆలయ సన్నిధిలో ఐదు రోజులు జరగబోయే లింగ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్ల నాటి దేవాలయాన్ని వినూతన రీతిలో పూర్వ వైభవం తీసుకొచ్చి నేడు దక్షిణ కాశి మహా కైలాసేశ్వరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కాశీ క్షేత్రంలో తోమ్మిది రాత్రులు పూజలందుకున్న మ్రుత్తిక కోటి లింగాలను తీసుకొచ్చి మన కైలాషేశ్వర గర్భ గుడిలో ప్రతిష్ట నిర్వహించడం జరిగు తోందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి భక్తికి పాత్రులై తీర్థ ప్రసాదాలను స్వీకరించి చేయగలరన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అప్పవారి శ్రీనివాస్,కొమ్మెర పూజిత వెంకట్ రెడ్డి, క్రిష్ణా రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిద్దాం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులు కామ్రేడ్ రామకృష్ణ,బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కరెంటు చార్జీలు తగ్గించా లంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తే అప్పుడున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బషీర్బా గ్ లో ముగ్గురు అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి కామ్రేడ్ రామకృష్ణ, కామ్రేడ్ బాలస్వామి లను, నిర్ధాక్షణంగా కాల్చి చంపడం జరిగిందని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లేష్ అన్నారు కరెంటు చార్జీలు తగ్గించాలంటూ గత 24 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పై ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా ఆగస్టు 28వ తారీఖు నాడు హైదరాబాదు అసెంబ్లీ ముందు తిరుగుబాటు చేసినారని, ఆ తిరుగుబాటును అణిచివేయడానికి చంద్రబాబు నాయుడుకి ఏమి దిక్కు తోచక 27 మందిపై కాల్పులు జరిపితే ముగ్గురు మా వీరులు అక్కడికక్కడే మరణించినారని అన్నారు. ఆ పోరాటం చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కళ్ళు తెరిపించినదని, ఇప్పటివరకు కరెంటు చార్జీలు పెంచడానికి ఎవరు కూడా సాహసం చేయలేదని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి నెలకు 3000 రూపాయల నుండి 3500 వరకు కరెంట్ బిల్లు వచ్చే విధంగా చట్టాన్ని తీసుకొచ్చినారని, ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ నిర్మల జ్యోతి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్.

- నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా.
- గత ప్రభుత్వం క్రీడాకారులను పట్టించుకోలేదు.
- ప్రపంచ చదరంగం క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ ఆవేదన.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారినిగా, ప్రపంచ క్రీడాకారునిగా అంకిత గౌడ్ పేరు సంపాదించుకున్నారు. గత 10 ఏళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారుల గురించి ఎంత మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన దుయ్య బట్టారు. తన కుమార్తె విషయంలో అప్పటి ప్రభుత్వము వివక్షత చూయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అందరూ అందరూ క్రీడాకారుల ను ప్రోత్సహించే రకంగా ప్రభుత్వం వారికి ఆర్థిక వనరులు కల్పించాలని ,వాళ్లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పరచాలని రామచంద్ర గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. చెందిన క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశానికి,పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారు. అయితే గత ప్రభుత్వం ఆమెను ప్రోత్సహించకపోవడంతో సొంతంగానే వివిధ దేశాలకు వెళ్లి చదరంగం పోటీల్లో పాల్గొని పలు పథకాలు సాధించారు. స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన పల్లె రామచంద్ర గౌడ్ కుమార్తె అంకిత గౌడ్ .ప్రపంచ చదరంగం క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ స్కూల్, కాలేజీ,యూనివర్సిటీ టోర్నమెంట్లో పలుమార్లు పాల్గొని ప్రతి దాంట్లో సెలక్షన్ అవ్వుకుంటూ యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ తరఫున రెండుసార్లు నేషనల్ సెలెక్ట్ అవడం జరిగింది. యూనివర్సిటీ ఇంటర్నేషనల్ తరఫున కూడా పాల్గొనడం విశేషం. అంకిత గౌడ్ ఎల్లో రేటింగ్ 2000 ప్లస్ ఉంటుంది .రేటింగ్ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో మహిళల్లో కూడా చాలా తక్కువగా ఉంటారు. డబ్బుతో కూడుకున్నది కావడంతో ఎక్కువమంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారు. ఎక్కువ టోర్నమెంట్లకు, ఎంట్రీ ఫీజులు, విదేశీ పర్యటన దేశంలో కూడా టూర్లు పోవడానికి అంకిత గౌడ్ సొంత ఖర్చులతో పాల్గొనడం జరుగుతుంది. చదరంగం పోటీల్లో రాణించడానికి కోచింగ్ కు గంటకు సుమారుగా 1,000 రూపాయల పైనే ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుందనీ అంకిత గౌడ్ నాన్న పల్లె రామచంద్ర గౌడ్ తెలిపారు. విదేశీ పర్యటనలో భాగంగా ఇప్పటివరకు యూరప్ టోర్నమెంట్స్, సెర్బియా విదేశీ పర్యటనలు సుమారుగా 8 దేశాల్లో అంకిత గౌడ్ పాల్గొన్నారు. కామన్వెల్త్ ప్రోగ్రాం లో కూడా ఆమె పాల్గొనడం జరిగినది. గ్రామీణ స్థాయి నుంచి వెళ్ళిన వారు చాలా తక్కువ మంది ఉంటారు. వీరందరికీ ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం ఇవ్వాలని ఆమె కోరారు. గత ప్రభుత్వాలు కొంతమంది క్రీడాకారులకు భూములు,ఆర్థిక వనరులు కల్పించడం జరిగిందని, కొంతమందిని ప్రోత్సహించడం జరిగిందని,అది కూడా ఒకరిద్దరికి మాత్రమే నని రామచంద్ర గౌడ్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తక్కువ ఉన్న వారికి కూడా ప్రోత్సహించడం జరిగిందని,ప్రతి ఒక్క క్రీడాకారున్ని ప్రోత్సహించి, ఉన్నతంగా ఉన్న వారికి ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే అన్ని క్రీడలకు ప్రోత్సహించి,వారికి సపోర్ట్ గా ఉండాలని, క్రీడా చట్టం తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి కూడా అవకాశం కల్పించాలని, స్కూల్లో ప్రతి ఒక్కరు పాల్గొని రకంగా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రోత్సహించే రకంగా క్రీడాకారులకుభూములను ,ఫ్లాట్లను, ఆర్థిక వనరులు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయనసూచించారు. అంతర్జాతీయ క్రీడాకారినిగా, ప్రపంచ క్రీడాకారునిగా అంకిత గౌడ్ పేరు సంపాదించుకున్నారు. గత 10 ఏళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారుల గురించి ఎంత మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన దుయ్య బట్టారు. తన కుమార్తె విషయంలో అప్పటి ప్రభుత్వము వివక్షత చూయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అందరూ అందరూ క్రీడాకారుల ను ప్రోత్సహించే రకంగా ప్రభుత్వం వారికి ఆర్థిక వనరులు కల్పించాలని ,వాళ్లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పరచాలని రామచంద్ర గౌడ్ ప్రభుత్వానికి సూచించారు.

## ముగ్గురు వ్యక్తులు బొమ్మ బొరుసు ఆట ఆడుతున్నారని సమాచారం పోలీసులకు రాగా అక్కడికి వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు.






తెలంగాణ కెరటం కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28: నమ్మదగిన సమాచారం మేరకు దేవునిపల్లి పిఎస్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద ముగ్గురు వ్యక్తులు బొమ్మ బొరుసు ఆట ఆడుతున్నారని సమాచారం రాగా దేవునిపల్లి ఎస్ఐ ,సిబ్బంది వెళ్లి ఈ కింద పేర్కొన్న వ్యక్తులను పట్టుకొని వారి నుండి 1,300 రూపాయల నగదు, ఒక బైక్ ని స్వాధీన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్ వన్. కడమంచి ప్రకాష్ తండ్రి మల్లేష్, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: గోసంగి, వృత్తి:లేబర్, రెసిడెన్షియల్ అడ్రస్ హెచ్-నెంబర్ 6-49/37/1, బీడీ వర్కర్స్ కాలనీ, కామారెడ్డి. 8179762046, ఆర్ 2: చింతల కృష్ణ తండ్రి నర్సిములు, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: గోసంగి, వృత్తి:లేబర్, రెసిడెన్షియల్ అడ్రస్ ఇంటి నెంబర్: 8-112/4, గోసంగి కాలనీ, కామారెడ్డి. 9515788226 చింతల కృష్ణ తండ్రి నర్సింలు, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: గోసంగి, వృత్తి: కార్మిక అడ్రస్ గోసంగి కాలనీ కామారెడ్డి అని దేవుని పల్లి పోలీసులు తెలిపారు.

## వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి భక్తులకు మంత్రి పొన్నం ప్రభాకర్ రావు శుభవార్త వినిపించారు. తాను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి వేములవాడలోనూ తిరుమల తరహాలో నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయాలని పూనుకున్నట్టు వెల్లడించారు. అందుకు భక్తులు, దాతలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభించాలని అనుకుంటున్నామని తెలిపారు. తిరుమలలో వెంగమాంబ సత్రం మాదిరిగా.. వంటకి సంబంధించి అత్యాధునిక సామాగ్రితో సహా అన్ని ఏర్పాట్లు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి కోరుకున్నారు. తిరుపతిలో అన్నదాన సత్రం ప్రారంభించిన ఎన్టీఆర్ను జ్ఞాపకం ఉంచుకుంటామన్న మంత్రి పొన్నం ప్రభాకర్.. వేములవాడలో భక్తులు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చే వారినీ గుర్తుంచుకుంటామన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నిత్యాన్నదానం సత్రం కోసం అందరూ సహకరించాలని సూచించారు. భక్తులు, స్వచ్ఛంద సంస్థలు దేవాలయానికి సహకరించాలన్నారు. నిత్యాన్నదాన సత్రం ప్రభుత్వం నుంచి భవన నిర్మాణానికి ఆది శ్రీనివాస్తో కలిసి పూనుకున్నట్టు మరోసారి వివరించారు. కార్తీక మాసం వరకు ఈ నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. వేములవాడలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. వేములవాడలో పర్యటించారు. శ్రావణ మాసం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి పూజా కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. రాజన్న భక్తుడిగా శ్రావణ మాసం వేళ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నట్టు మంత్రి పొన్నం వివరించారు.

## కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 28 మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేశారు మొదటగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కి చేరుకోగానే స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి,పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ కాంపౌండ్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి,యాక్సిడెంట్ కి గురైన ద్విచక్ర, ఫోర్ వీలర్ పరిశీలించి, అలాగే నూతన రంగులతో సుందరీకరించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, స్టేషన్లో రికార్డ్స్ తనిఖీ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం ద్వారా మాట్లాడుతూ, యాక్సిడెంట్కు గురైన వాహనాలను వెంటనే బాధితులకు సమాచారం అందించి వాహనాలపై ఉన్న కేసులపై విచారించి కేసులు ముగించాలని, బాధితులు వాహనాలు తీసుకపోలేని పక్షంలో వాహనాలను వేలం పాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే విచారించి ప్రజలతో ఎప్పుడూ ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలని అన్నారు, నిత్యం రోడ్లపై జరిగే యాక్సిడెంట్స్ ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు యాక్సిడెంట్స్ పట్ల ఎప్పటికప్పుడు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు యాక్సిడెంట్ పై అవగాహన చేసి యాక్సిడెంట్స్ ని పూర్తిగా తగ్గించి ప్రజలను కాపాడాలని అన్నారు. అలాగే రాబోయే వినాయక చవితి, దుర్గాష్టమి, సందర్భంగా గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా గణేష్ మండపాల వద్ద యూత్, కమిటీలను పిలిచి వాళ్లకు తగిన ఆంక్షలు పెట్టాలని అన్నారు. అలాగే చెరువుల వద్ద కుంటల వద్ద డ్యాముల వద్ద సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజుకి పెరుగుతున్న క్రమంలో అలాంటి సంఘటనాలపై విచారణ చేసి ప్రజలకి తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట 28: బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా సంభంధిత శాఖలు ముందస్తు చెర్యలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు వినాయక మండపాల ఏర్పాటుకు ముందస్తుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, నిబంధనల మేరకు మాత్రమే ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ తాత్కాలిక కనెక్షన్లను మండపాలకు అందించాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వినాయక చవితి నుండి వినాయక నిమజ్జనం వరకు పోలీస్ శాఖ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా నిమజ్జనం ప్రాంతంలో విద్యుత్ వెలుగులు, క్రేన్లు, త్రాగునీరు, అంబులెన్స్, ఫైర్ సర్వీస్ సేవలను ఉపయోగించాలని అన్నారు రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. డివిజన్ మున్సిపల్ స్థాయిలలో గణేష్ ఉత్సవాల సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. అలాగా ఈ సమయంలోనే మీలాదిన్నబి పండుగ ఉంటది కాబట్టి ఆ పండుగ నిర్వహణపై అధికారులు మత పెద్దలు సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సింధుశర్మ, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి బాన్సువాడ, ఎల్లారెడ్డి, డిఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ మహిళకు క్షమాపణ ఎమ్మెల్సీ కవిత క్షమాపణ చెప్పాలి

**- నా రెడ్డి మోహన్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణలో అడుగు పెట్టాలి: జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో అరెస్టయి బెయిల్ పై విడుదల అయినంత మాత్రాన కేసు గెలిచినట్టే? ఎమ్మెల్సీ కవిత గారిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది? ఎందుకు ఈ సంబరాలు? తెలంగాణ మహిళ పరువు ప్రతిష్టలను దేశ రాజధానిలో దిగజార్చిన, బతుకమ్మగా చెప్పుకునే గౌరవ శ్రీమతి కవిత గారు తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పి తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పాటుచేసిన ఉద్యమ పార్టీ, రాజకీయ పార్టీగా మారి కోట్ల రూపాయలు దోచుకొని, అవి సరిపోవటం లేదని టిఆర్ఎస్ పార్టీని, దేశంలో దోచు కొనడానికి బి ఆర్ ఎస్ పార్టీగా పేరును మార్చి దేశాన్ని దోచేశారు. ప్రజలు వీటన్నిటిని గమనించి, అసెంబ్లీ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పారు. అయినా మీ అక్రమాలు, అవినీతి, దొర అహంకార బుద్ధి తగ్గకపోవడంతో, పార్లమెంట్ ఎన్నికల్లో మీ బి ఆర్ ఎస్ ఉనికి లేకుండా చేసిన మీకు బుద్ధి రావటం లేదు. తెలంగాణ ఉద్యమానికి ముందు, మీ ఆర్థిక పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసు, నేడు దుబాయ్ లో బూజు ఖలీఫా టవర్లో విలాసవంతమైన బిల్డింగ్లు కొనుగోలు చేయడం మీ అవినీతికి నిదర్శనం. ప్రజలు తెలంగాణను తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకుంటే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గద్దల లాగా మీ కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచేసింది.

# యోగాతో బరువు తగ్గొచ్చు..?



ప్రస్తుతం పెరుగుతున్న బరువు, ఊబకాయం చాలా మందికి సమస్యగా మారుతోంది. దీని వల్ల అనేక ఇతర వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది. ఊబకాయం నుండి బయటపడటానికి ప్రజలు వ్యాయామం, డైటింగ్‌ను ఆశ్రయిస్తారు. కానీ భారీ వ్యాయామం, డైటింగ్ రెండూ చేయడం అందరికీ సులభం కాదు. ఇటువంటి పరిస్థితిలో మీరు బరువు తగ్గడానికి ఈ 5 యోగాసనాలను చేయవచ్చు. బరువు తగ్గడానికి, భారీ వ్యాయామం చేయడానికి బదులుగా మీరు ధనురాసనం చేయవచ్చు. దీంతో పొట్ట కండరాలు రిలాక్స్ అవుతాయి. ధనురాసనం చేయడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

క్రమం తప్పకుండా ఈ యోగా చేస్తే బరువు తగ్గవచ్చు. ఇది చేయుటకు శరీరాన్ని విల్లు ఆకారంలో చేయాల్సి ఉంటుంది. త్రికోణాసనం చేయడం బరువు తగ్గడానికి కూడా మేలు చేస్తుంది. ఇలా చేయడం వల్ల పొట్ట, నడుము, తొడల కొవ్వును తగ్గించుకోవచ్చు. ఇది జీర్ణక్రియకు కూడా మంచిది. మీరు దీన్ని సులభంగా చేయవచ్చు. సూర్య నమస్కారంలో అనేక యోగ భంగిమలు ఉన్నాయి. ఇలా చేయడం వల్ల శరీరం మొత్తం చురుకుగా ఉంటుంది. కేలరీలను బర్న్ చేయడానికి, బరువు తగ్గడానికి సూర్య నమస్కారం చేయడం ఉత్తమం. ఇది జీర్ణక్రియకు కూడా మంచిది. కుంభకాసనం చేయడం వల్ల పొట్టపై పేరుకుపోయిన కొవ్వు తగ్గుతుంది. ఇది ప్లాంక్ పోజ్. దీన్ని చేయడానికి యోగా చాపపై మీ కడుపుపై ??పడుకోండి. దీని తరువాత కాలి, అరచేతులపై పైకి లేపండి. ముఖాన్ని క్రిందికి ఉంచండి. ఈ స్థితిలో కొంతకాలం ఉండండి. అప్పుడు మీ కడుపు మీద పడుకోండి. బొడ్డు కొవ్వు తగ్గడానికి ఉష్ట్రాసనం చేయడం మంచిది. ఇది శరీరం ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది. బరువును సులభంగా తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి ఈ యోగా చేస్తున్నప్పుడు మీరు అనేక విషయాలను గుర్తుంచుకోవాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగి చురుగ్గా ఉండండి.

# బాదం పప్పును ఎలా తినాలి ?

డ్రై ఫ్రూట్స్ లో ఒకటైన బాదంపప్పు గురించి మనందరికీ తెలిసిందే.



బాదంపప్పు వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిలో ఎక్కువ మొత్తంలో విటమిన్లు ఖనిజాలు ఫైబర్ లభిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఈ బాదంపప్పుని ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే చాలామందికి బాధ పప్పును తినేటప్పుడు తొక్కతో పాటు తినాలా, లేకుంటే తొక్క లేకుండా తినాలా అన్న సందేహం కలుగుతూ ఉంటుంది. మరి ఈ విషయం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ముందుగా బాదంను తొక్కతో పాటు తినడం వల్ల కలిగే లాభాల విషయానికి వస్తే.. చాలామంది బాదం పై తొక్కను తీసివేసి విత్తన భాగాన్ని మాత్రమే తింటారు. కానీ బాదం పై తొక్క కూడా అనేక పోషకాలతో నిండి ఉంటుంది. బాదం పై తొక్కలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా అధికంగా ఉంటాయి. అలాగే బాదం పై తొక్కలో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అదేవిధంగా రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ను కూడా తగ్గిస్తాయి. అలాగే బాదం పై తొక్కలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను కూడా తగ్గిస్తుంది. బాదం పై తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని స్వేచ్ఛా రాశుల నుంచి రక్షిస్తాయి. ముడతలు, చర్మం వృద్ధాప్యం వంటి సమస్యలను నిరోధిస్తాయి. ఇక తొక్క లేకుండా బాదం తినడం వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే.. బాదం పప్పు పై తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం నివారిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అలాగే బాదం పప్పు పై తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను నష్టం నుంచి రక్షిస్తాయి, వ్యాధులను నిరోధిస్తాయి. అలాగే ఇందులో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. ఇది జుట్టు అలాగే చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదం పప్పు పై తొక్కలో మెగ్నీషియం, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి, నరాల ఆరోగ్యానికి శరీరంలోని వివిధ రకాల ప్రక్రియలకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# నాన్‌వెజ్ నెల రోజుల పాటు మానేస్తే



కొందరికి ముక్క లేనిదే ముద్ద దిగదు. వెజ్ ఫుడ్ కంటే నాన్ వెజ్‌కే ఎక్కువ ఇష్టం చూపిస్తారు. కొంతమంది దేవుడి మీద భక్తితో కొన్ని వారాలు తినరు. కానీ ఈరోజుల్లో చాలామంది వారాలతో సంబంధం లేకుండా ప్రతి రోజూ నాన్ వెజ్ తింటున్నారు. వెజ్ కర్రీలు అయితే పొద్దున్న వండిన కూర మళ్లీ వండితే.. రోజూ ఇదేనా అని తినడం మానేస్తారు. కొందరైతే గొడవ కూడా పెట్టుకుంటారు. అదే నాన్ వెజ్‌ను రోజూ పెట్టినా బోర్ కొట్టదు. మూడు పూటలు పెట్టిన నాన్ వెజ్ తింటారు. అయితే ఇందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ మితంగా మాత్రమే తినాలి. లేకపోతే అనారోగ్య సమస్యలు తప్పవు. అయితే నాన్ వెజ్ తినే వాళ్లతో పోలిస్తే.. తినని వాళ్లలో చాలా మార్పులు మనం గమనించవచ్చు. కనీసం ఒక నెల రోజుల పాటు నాన్ వెజ్ తినకుండా ఉండండి. అప్పుడు ఫలితం మీరే చూస్తారు. మొదట్లో కష్టమైన నెల రోజుల పాటు నాన్ వెజ్ తినకుండా ఉండండి. నాన్ వెజ్‌కి బదులు ఆకు కూరలు, తాజా కూరగాయలు, సోయా బీన్స్, ఫైబర్ ఉండే పదార్థాలను ఎక్కువగా తీసుకోండి. ఇందులోని పోషకాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అలాగే మలబద్ధకం, ఫైల్స్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే మొక్కలకు సంబంధించిన ఆహారాల్లో కెలరీలు తక్కువగా ఉంటాయి. దీనివల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. మాంసాహారాల్లో సాచురేటెడ్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. నాన్ వెజ్ తినే వాళ్లతో పోలిస్తే.. తినని వాళ్ల స్కిన్ చాలా కాంతిమంతంగా ఉంటుంది. వెజ్ ఎక్కువగా తినడం వల్ల ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. మాంసాహారం వల్ల కొందరికి శరీరంలో వాపు ఏర్పడుతుంది. అలాగే పెద్ద పేగు, రొమ్ము క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శాకాహారంలో కాల్షియం, ప్రొటీన్, ఐరన్, విటమిన్లు, ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అందుతాయి. అలాగే కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. నాన్ వెజ్ మానేసి అన్ని రకాల కూరగాయలు, తాజా పండ్లు తినాలి. వెజ్ తినడం వల్ల రక్తపోటు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే జీర్ణ క్రియ కూడా సక్రమంగా పనిచేస్తుంది. అలాగే టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా శాకాహారం తగ్గిస్తుంది. నాన్ వెజ్ తినడం వల్ల మూత్ర విసర్జన ఫ్రీగా కాదు. అదే శాకాహారం తింటే ఫ్రీగా అవుతుంది. వీటితో పాలు దీర్ఘకాలిక సమస్యలను తగ్గిస్తాయి. కాబట్టి ఒక్క నెల రోజులు నాన్ వెజ్ తినకుండా ఉండండి. మీ శరీరంలో వచ్చే మార్పులను మీరే గుర్తిస్తారు.

# మినపప్పుతో ఎంత ఆరోగ్యమో తెలుసా..?

ఆయుర్వేదవైద్యంలో ఆస్తమా, పక్షవాతం, ఆర్థరైటిస్, వంటి వ్యాధుల నివారణలో కూడా ఈ పప్పును వాడుతారు. ఈ పప్పులో ప్రోటీన్లు, విటమిన్ బీ పుష్కలంగా లభిస్తాయి. మినపప్పు తీసుకోవడం వల్ల తల నొప్పి, జ్వరం, ఇంఫ్లమేషన్ వంటి సమస్యలనుంచి బయటపడొచ్చు. డయాబెటిస్ రోగులకే కాదు అందరికీ ఇది మంచి బలవర్ధకమైన ఆహారం. ఇందులో ఎసెన్షియల్ ఎమైనో యాసిడ్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. కిడ్నీల సంరక్షణలో మినపప్పు అద్భుతంగా పనిచేస్తుంది. డయాబెటిస్ రోగులకు ముఖ్యంగా కావాల్సింది హెల్తీ డైట్. అంటే ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తప్పకుండా తీసుకోవాలి. ప్రోటీన్ అండ్ ఫైబర్ ఆధారిత ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉండటమే కాకుండా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా మినపప్పు ఇందుకు అద్భుతంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ఇందులో ఉండే పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. పప్పు గట్ హెల్త్ ను మెరుగుపరిచి, శరీరంలోని ఐరన్ లెవల్స్ ను పెంచేందుకు సహకరిస్తుంది. గుండెను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుతుంది. నాడీ బలహీనత, పాక్షిక పక్షవాతం, ముఖ పక్షవాతం, ఇతర రుగ్మతల నివారణకు వివిధ ఆయుర్వేద ఔషధాలలో మినపప్పును ఉపయోగిస్తారు. మధుమేహం ఉన్నవారికి కూడా మంచిది. మినపప్పు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. మినపప్పులో ప్రోటీన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. పొటాషియం, ఐరన, ఫోలేట్, కాల్షియం పెద్దమొత్తంలో ఉంటుంది. మినపపప్పులో రెండు రకాలుంటాయి. ఇందులో తొక్కతో ఉన్నవి తింటే మరింత ప్రయోజనకరం. ముఖ్యంగా మహిళల సౌందర్యపోషణ విషయంలో మినపప్పు ద్వారా అనేకరకాల ప్రయోజనాలు పొందవచ్చు. ఇందులో మినరల్స్ , విటమిన్స్, పుష్కలంగా ఉంటాయి. ఇవి సన్ టాన్స్ ను తొలగిస్తాయి. ఆరోగ్యవంతమైన, జుట్టుకు మినపప్పులో ఉండే పోషకాలు ఎంతగానో మేలు చేస్తాయి. బరువు తగ్గించడంలో మినప పప్పు చాలా బాగా ఉపయోగపడుతుంది.



# అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్.

- నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా.
- గత ప్రభుత్వం క్రీడాకారులను పట్టించుకోలేదు.
- ప్రపంచ చదరంగం క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ ఆవేదన.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారినిగా, ప్రపంచ క్రీడాకారునిగా అంకిత గౌడ్ పేరు సంపాదించుకున్నారు.గత 10 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారుల గురించి ఎంత మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన దుయ్య బట్టారు. తన కుమార్తె విషయంలో అప్పటి ప్రభుత్వము వివక్షత చూయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అందరూ అందరూ క్రీడాకారుల ను ప్రోత్సహించే రకంగా ప్రభుత్వం వారికి ఆర్థిక వనరులు కల్పించాలని ,వాళ్లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పరచాలని రామచంద్ర గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. చెందిన క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశానికి,పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారు.అయితే గత ప్రభుత్వం ఆమెను ప్రోత్సహించకపోవడంతో సొంతంగానే వివిధ దేశాలకు వెళ్లి చదరంగం పోటీల్లో పాల్గొని పలు పథకాలు సాధించారు.స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన పల్లె రామచంద్ర గౌడ్ కుమార్తె అంకిత గౌడ్ .ప్రపంచ చదరంగం క్రీడాకారిణి పల్లె అంకిత గౌడ్ స్కూల్, కాలేజీ,యూనివర్సిటీ టోర్నమెంట్లో పలుమార్లు పాల్గొని ప్రతి దాంట్లో సెలక్షన్ అవ్వుకుంటూ యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ తరపున రెండుసార్లు నేషనల్ సెలెక్ట్ అవడం జరిగింది.యూనివర్సిటీ ఇంటర్నేషనల్ తరపున కూడా పాల్గొనడం విశేషం.అంకిత గౌడ్ ఎల్లో రేటింగ్ 2000 ప్లస్ ఉంటుంది .రేటింగ్ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో మహిళల్లో కూడా చాలా తక్కువగా ఉంటారు.డబ్బుతో కూడుకున్నది కావడంతో ఎక్కువమంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారు.ఎక్కువ టోర్నమెంట్లకు, ఎంట్రీ ఫీజులు, విదేశీ పర్యటన దేశంలో కూడా టూర్లు పోవడానికి అంకిత గౌడ్ సొంత ఖర్చులతో పాల్గొనడం జరుగుతుంది. చదరంగం పోటీల్లో రాణించడానికి కోచింగ్ కు గంటకు సుమారుగా 1,000 రూపాయల పైనే ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుందనీ అంకిత గౌడ్ నాన్న పల్లె రామచంద్ర గౌడ్ తెలిపారు. విదేశీ పర్యటనలో భాగంగా

ఇప్పటివరకు యూరప్ టోర్నమెంట్స్, సెర్బియా విదేశీ పర్యటనలు సుమారుగా 8 దేశాల్లో అంకిత గౌడ్ పాల్గొన్నారు. కామన్వెల్త్ ప్రోగ్రాం లో కూడా ఆమె పాల్గొనడం జరిగినది. గ్రామీణ స్థాయి నుంచి వెళ్ళిన వారు చాలా తక్కువ మంది ఉంటారు. వీరందరికీ ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం ఇవ్వాలని ఆమె కోరారు.గత ప్రభుత్వాలు కొంతమంది క్రీడాకారులకు భూములు,ఆర్థిక వనరులు కల్పించడం జరిగిందని, కొంతమందిని ప్రోత్సహించడం జరిగిందని,అది కూడా ఒకరిద్దరికి మాత్రమే నని రామచంద్ర గౌడ్ తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తక్కువ ఉన్న వారికి కూడా ప్రోత్సహించడం జరిగిందని,ప్రతి ఒక్క క్రీడాకారున్ని ప్రోత్సహించి, ఉన్నతంగా ఉన్న వారికి ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే అన్ని క్రీడలకు ప్రోత్సహించి,వారికి సపోర్ట్ గా ఉండాలని, క్రీడా చట్టం తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి కూడా అవకాశం కల్పించాలని, స్కూల్లో ప్రతి ఒక్కరు పాల్గొని రకంగా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రోత్సహించే రకంగా క్రీడాకారులకుభూములను ,ఫ్లాట్లను, ఆర్థిక వనరులు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయనసూచించారు.అంతర్జాతీయ క్రీడాకారినిగా, ప్రపంచ క్రీడాకారునిగా అంకిత గౌడ్ పేరు సంపాదించుకున్నారు.గత 10 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారుల గురించి ఎంత మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన దుయ్య బట్టారు. తన కుమార్తె విషయంలో అప్పటి ప్రభుత్వము వివక్షత చూయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అందరూ అందరూ క్రీడాకారుల ను ప్రోత్సహించే రకంగా ప్రభుత్వం వారికి ఆర్థిక వనరులు కల్పించాలని ,వాళ్లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పరచాలని రామచంద్ర గౌడ్ ప్రభుత్వానికి సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ సేవలను ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలగిద్ద మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిని సందర్శించి రోగులకు సరైన వైద్యం మరియు మందులు ఇవ్వాలని వైద్యులకు సూచించడం జరిగింది మరియు ఆసుపత్రి ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆసుపత్రి వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బందులు మరియు గుండు పాటిల్ మాజీ సర్పంచ్ సచిన్ పాటిల్, పంచాయతీ సెక్రెటరీ గోపాల్ రెడ్డి ,అంబ్రెష్, సంజు పాటిల్, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ విషయం గురించి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని బ్యాంక్ మేనేజర్ లతో మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి రైతు రుణమాఫీ గురించి బ్యాంకు మేనేజర్లతో విషయం ఎలాంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న మరియు అర్హులైన రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా మరియు ఒక్కో రైతుకు అర్థం కాదు తెలియదు కనుక వారికి ఎలా చేస్తే వాళ్ళకి వారికి రుణమాఫీ అయితదో వారికి చెప్పాలి అలాగే బ్యాంక్ ఉద్యోగులు కూడా బడా బడా లీడర్లకూ ప్రాధాన్యత ఇవ్వకుండా మొదటగా రైతులకు వారికి రుణమాఫీ గురించి ఏదైనా సమస్య ఉండి వస్తే మొదటగా రైతులని పరిష్కరించిన తర్వాత వేరే వ్యక్తులది చూడాలని బ్యాంక్ మేనేజర్ సూచించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దయచేసి రైతులకు ఎలాంటి సమస్య లేకుండా ఒకవేళ రైతు విషయంలోనే ఏదైనా తప్పు ఉంటే రైతులకు చెప్పి వారికి ఏ విధంగా చేస్తే ఆ సమస్య పోతుందో వారికి చెప్పాలని ఎమ్మెల్యే బ్యాంక్ మేనేజర్లకు చెప్పడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నారాయణఖేడ్ ఆర్ డి ఓ మరియు వివిధ మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు మరియు నియోజకవర్గంలోని ప్రతి బ్యాంకు మేనేజర్లతో పాటు రైతులు కూడా వారి సమస్యను ఎమ్మెల్యే కి చెబుతూ వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## కంగ్టి: మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల సంబరాలు



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి మండల్ లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి లిక్కర్ స్కాం అని కుట్ర కోణంతో పెట్టిన కేసులో దాదాపు 166 రోజులపాటు తీహార్ జైల్లో గడిపి ఏ ఆధారాలు లేకుండా రాజకీయ ప్రేరణతో పెట్టిన కేసులో ఈరోజు సుప్రీంకోర్టు కవిత గారు నిర్దోషి అని బెయిల్ ఇచ్చిన సందర్భంగా కంగ్టి మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు మరియు బిఆర్ఎస్ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు సేట్, తాజా మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు కృష్ణ ముదిరాజ్,పండరినాథ్ రావ్, సత్యనారాయణ, సాయిలు, దత్తు రామ్ పాటిల్, మాజీ ఎంపీటీసీలు అంబాజీ పాటిల్,సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# 47 వార్డులో నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 28: కామారెడ్డి పట్టణంలోని 47వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల ఈరోజు నీటి సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ వేయించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,మున్సిపల్ కమిషనర్ సుజాత,వార్డ్ కౌన్సిలర్, గేరిగంటి లక్ష్మీనారాయణ,పాత శివ కృష్ణమూర్తి, పంపరి లతా శ్రీనివాస్,చాట్ల వంశీ, పిడుగు మమతా సాయిబాబా, నజీరుద్దీన్,పిట్ల వేణు,మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 28 ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండలం ఉత్ పల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సంజీవ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భీమన్న,రాజు రెడ్డి తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ మహారాజ్ దుర్గామాత గుడి నిర్మాణం కోసం కడప నిర్మాణం.

- రామాయంపేట మున్సిపాలిటీ రెండవ వార్డులు గిరిజన సోదరులు కడప ఎక్కించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా రామయంపేట మున్సిపల్ పట్టణ పరిధిలో రామయంపేట్ తండాలో బుధవారం సేవాలాల్ మహారాజ్ దుర్గామాత దాతల సహకారంతో కడప జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తాండవాసులు లంబాడి ఐక్యవేదిక మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సురేష్ నాయక్,తాండ పెద్దవాళ్లు,గణేష్ నాయక్,నేరు నాయక్,శంకర్ నాయక్,తండ యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

# గణేష్ మండపం పెట్టాలంటే ఇవి తప్పనిసరిగా పాటించాల్సిందే.....!.

- సిద్దిపేట ఏసిపి జి. మధు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట డివిజన్లోని వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు https://www.tspolice.gov.in సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు.2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ/ ఎస్ఐ గారి వద్ద నుండి సమాచారం తెలుసుకోగలరని తెలిపారు.

గణేశుడిని/ వినాయకుని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు

1. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి.
2. కరెంట్ కనెక్షన్ కోసం DD అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి.
3. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి.
4. DJలకు అనుమతి లేదు.
5. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి.
6. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు.
7. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని,
8. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి.
9. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి.
10. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో భిన్నత్వంలో ఏకత్వం లాగా పండుగ జరుపుకోవాలని ఏసీపీ మధు సూచించారు.

# నారాయణఖేడ్ లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి లిక్కర్ స్కాం అని కుట్ర కోణంతో పెట్టిన కేసులో దాదాపు 166 రోజులపాటు తీహార్ జైల్లో గడిపి ఏ ఆధారాలు లేకుండా రాజకీయ ప్రేరణతో పెట్టిన కేసులో ఈరోజు సుప్రీంకోర్టు కవిత నిర్దోషి అని బెయిల్ ఇచ్చిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బిఆర్ఎస్ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంబదాస్, లయక్, గోపాల్, ఉబెడ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నరసింహులు యాదవ్, కురుమ సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మల్గొండ, పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, సంతోష్ కుమార్ ముదిరాజ్, తాజా మాజీ సర్పంచులు రాజు, దత్తు, నాయకులు సిద్దు, శివ, అబ్బు పటేల్, శ్రీనివాస్, చంద్రకాంత్, శంకర్ నాయక్, సాయి యాదవ్, సర్దార్ నాయక్, సలీం, దత్తు, శ్రీకాంత్, లక్ష్మణ్ నాయక్, నర్సింలు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఆమీర్ ఆలీనీ సన్మానించిన ముస్లిం మైనారిటీ నాయకులు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,28 : ఎమ్మెల్సీగా ఇటీవల ఎన్నికైన ఆమీర్ ఆలీని యునైటెడ్ ముస్లీం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మొహమ్మద్. ముజాహిద్. ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, తెలంగాణలో ముస్లిం మైనార్టీ సమాజం ఆర్థికంగా, ఉద్యోగ అవకాశాలు లేక, వ్యాపారాల్లో స్తోమత లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలను ఆమీర్ ఆలీ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ ఆమీర్ ఆలీ మాట్లాడుతూ మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం తన ప్రయత్నాలను కొనసాగిస్తానని, సమాజం యొక్క అన్ని వర్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ, సంఘ స్థాపకులు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్, పొలిటికల్ ప్రెసిడెంట్ హమీద్, వివిధ మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గల్ఫ్ రిటర్న్ కార్మికులకు పునరావాస పథకాలు అమలు చేయాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,28 : గల్ఫ్ రిటర్న్ కార్మికులకు పునరావాస పథకాలు అమలు చేయాలని ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షుడు బత్తిని రాజా గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆత్మనగర్ గ్రామానికి చెందిన వేములవాడ రాజు అనే యువకుడు మొదట దుబాయ్ వెళ్లి కంపెనీ సరియైన జీతము ఇవ్వకపోవడం వలన తిరిగి స్వదేశానికి వచ్చి అప్పులు పెరిగిపోవడం వలన మళ్లీ దువా కత్తర్ కు వెళ్లి అక్కడ పని చేస్తుండగా ఆరోగ్యం సహకరించకపోవడంతో స్వగ్రామానికి తిరిగి వచ్చాడని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, అప్పులు పెరిగిపోవడం వలన గత 15 రోజుల క్రితం వలన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డాడని అన్నారు. ఇట్టి విషాద సంఘటన చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ కార్మికుడు వేములవాడ రాజుకు ఒక కొడుకు, నాలుగు సంవత్సరాల కూతురు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారని, ప్రభుత్వము వెంటనే గల్ఫ్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వము గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి, ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఐదు కోట్ల వార్షిక సహాయనిధి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రవాస భారతీయ భీమా యోజన పథకంలో సహజ మరణం కూడా చేర్చి, పది లక్షల విలువైన ప్రమాద బీమా గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

# బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం తుమ్మన్ పెట్ నుండి లక్నారం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి బుధవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీటి రోడ్డు లేక ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్రెడ్డి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశజ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్ లు పంపిణి



తెలంగాణ కెరటం ఆగష్టు 28 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశజ్యోతి స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ అధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణిచేశారు ఈ సందర్బంగా సంస్థ డైరెక్టర్ నందకుమార్ మాట్లాడుతు ఆశజ్యోతి స్వచ్చంద సంస్థ సామాజిక స్పృహతో పాఠశాలలోని విద్యార్థులకు విద్యా వైద్య రంగాలలో సేవలను అందించడం జరుగుతుందని పేర్కోన్నారు అనంతరం సంస్థ డైరెక్టర్ నందకుమార్ ను శ్యాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రదానోపాద్యాయులు ఉపాద్యాయులు ఏ ఏ పి సి చైర్ పర్సన్స్ విద్యార్థులు పాల్గోన్నారు

## రైతు రుణమాఫీ విషయంలో స్పష్టత ఇవ్వని బ్యాంక్ అధికారులు.

- రైతులకు మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో అమ్రాబాద్ బ్యాంకు ముందు ధర్నా.
- వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (ఆగస్టు 28): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కొంతమంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, కానీ బ్యాంకులో మాత్రం రుణమాఫీ అయిన రైతులు బ్యాంకు వద్ద కు వచ్చి ఎన్నో రోజులుగా పడి కాపులు కాస్తున్న బ్యాంకు ఆడిట్ జరుగుతుందని, బ్యాంకు ఉద్యోగస్తులు మాత్రం రైతులను ఇబ్బంది పెడుతున్నారని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో వారి లిస్టును బ్యాంకు ముందు ఏర్పాటు చేయాలని ప్రతిరోజు ఎంతమందికి రెనువల్ చేస్తారో వారి లిస్ట్ కూడా ఏర్పాటు చేయడం వలన మండలంలో ఉన్నటువంటి రైతులందరూ బ్యాంకు వద్దకు రాకుండా ఎవరిది రినువల్ అయితాదో ఆ రైతులు మాత్రమే బ్యాంకు వద్దకు వస్తారు. కావున బహిరంగ ప్రకటన చేయాలని, కానీ ప్రభుత్వం చెప్తున్నట్టే విధంగా బ్యాంక్ అధికారులు చెప్పకపోవడం రైతులను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడడం తప్ప నిజాలు మాట్లాడకపోవడం చాలా బాధాకరం కాబట్టి ప్రభుత్వము,బ్యాంకు అధికారుల మధ్యన రైతులను బలి చేయకూడదని సత్వరమే రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్, అమ్రాబాద్ గ్రామ రైతులు నోముల వెంకటయ్య గౌడ్,కంచర్ల అజయ్, గోలి శివ, మాధగోని సతీష్ కుమార్ తోపాటు చాలామంది రైతులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్టాప్ వర్క్ ఫ్రం హెూం తొలగించాలని ర్యాలీ




(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 28 : పోచారం మున్సిపల్ పరిధి ఇన్ఫోసిస్ వద్ద క్యాంటీన్ యూనియన్ నాయకుడు ఆధ్వర్యంలో స్టాప్ వర్క్ ఫ్రం హెూం తొలగించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు మాట్లాడుతూ 2020 ఏప్రిల్ నుండి 2024 ఆగస్టు వరకు వర్క్ ఫ్రం హెూం కొనసాగుతుంది.. కొవిడ్ సమయంలో గవర్నమెంట్ ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం ఎన్నో రాష్ట్రాల నుంచి ఇక్కడికి పని చేయడానికి వచ్చిన ఐటి ఉద్యోగస్తులకు ఇబ్బంది కలగకుండా వాళ్లు ఇంటికి వెళ్లే పరిస్థితి లేదు కాబట్టి హాస్టల్స్ ని క్యాంటీన్స్ ని యధావిధిగా కొనసాగించాలని గవర్నమెంట్ పెట్టిన రూల్స్ ని పాటిస్తూ మేము క్యాంటీన్లను, హాస్టలను తెరిచి ఉంచాము. కానీ ఇప్పటికీ అదే వర్క్ ఫ్రం హెూం కొనసాగుతుంది పోచారం ఇన్ఫోసిస్ నమ్ముకుని ఎంతోమంది జీవనాన్ని కొనసాగిస్తున్నారు వర్క్ ఫ్రం హెూం వల్ల మాకు ఎంతో నష్టం జరుగుతుంది అని తెలిపారు. క్యాంటీన్ యజమానులు, ఆటో యూనియన్లు మరి ఇతర విభాగాలు ఎంతో నష్టపోతున్నారు అని అన్నారు. ఇకనైనా ఇన్ఫోసిస్ యజమాన్యం, గవర్నమెంట్ తక్షణమే వర్క్ ఫ్రం హెూం ని రద్దుచేసి వెంటనే వర్క్ ఫ్రం ఆఫీస్ ప్రక్రియని కొనసాగించాలని కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ పారిడార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, సెక్రెటరీ కరుణాకర్ , మహీధర్ , బిల్డింగ్ ఓనర్స్ రామ్ రెడ్డి , సుధీర్ రెడ్డి , ఉపేందర్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

## కూచిపూడి నాట్య ప్రదర్శనలో అవార్డు అందుకున్న మోక్షదృతి.







(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 28 : నృత్య రంగంలో రాణించి ప్రపంచస్థాయి గుర్తింపు సాధించాలని సంఖ్యా శాస్త్రవేత్త, జ్యోతిష్యుడు దైవజ్ఞశర్మ తెలిపారు. నగరంలోని రవీంద్రభారతిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షదృతి పాల్గొని అత్యుత్తమ నాట్య ప్రదర్శన ప్రదర్శించి దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృత్య రంగంలో బాలికలు రాణించాలని, భారతీయ నృత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేలా ప్రదర్శనలు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మోక్షదృతిని అభినందించి ఆయన చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. లహరిశ్రీ నృత్య నికేతన్ చైర్ పర్సన్, నాట్య గురువు డాక్టర్ పి. ఝాన్సీరామ్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగాలలో రాణించిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు.

కూచిపూడి నాట్య ప్రదర్శనలో మోక్షదృతి అత్యుత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు వివిధ నృత్య అకాడమీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయం లో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోల్ల.సంజీవ రెడ్డి -శాసనసభ్యులు ఖేడ్




తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 28 ఆగస్ట్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కావున ఈరోజు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది

ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రులు మరియు మన నారాయణఖేడ్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ మరియు వారి తో పాటు సహచర శాసనసభ్యులు పాల్గొన్నారు

## నూతన ఏ ఈ ఓ ను సన్మానించిన వెల్టూర్ గ్రామ ప్రజలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వెల్టూర్ గ్రామానికి నూతనంగా వచ్చిన ఏఈఓ చిన్యానాయక్ ను బుధవారం గ్రామ యువకులు రైతులు గ్రామ పెద్దలు ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా కప్పి సన్మానించారు. ఏఈఓ ను సన్మానించిన వారిలో గ్రామ పెద్దలు బూషిరాజ్ మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, యువకులు గుద్దటి బాలరాజు, ఉప్పరి బాలరాజు మరియు లింగమయ్యా గౌడ్, భాస్కర్ రెడ్డి, విజయారెడ్డి, సత్యనారాయణ, నరేందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



తెలంగాణ కెరటం బచ్చన్నపేట ఆగస్టు 28 కొన్నే గ్రామంలో కర్రె వజ్రమ్మ కొమురయ్య గారి కుమార్తె అన్విక వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా 5000ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ప్రతి పేద కుటుంబానికి సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఆగయ్య పసుల సిద్ధిరాములు ఎంటె శ్రీనివాస్ కొండి ఉప్పల్ రెడ్డి మల్ల కిష్టయ్య గొంగిడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## నాలాను ఆక్రమించి జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని

-మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు




(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 28 : ఘట్ కేసర్ మున్సిపల్ పరిధి మారుతీ నగర్, శ్రీనిధి కాలనీలలో ఈద్గా దగ్గర కాలనీలోకి వచ్చే నాలాను కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక కాలనీ వాసులంతా ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. నాలాను ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాన్నీ వెంటనే అడ్డుకోకపోతే కాలనీలోకి రాకుండా దారే లేకుండా పోతుందని భవిష్యత్తులో కూడా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెంటనే అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని కాలనీ వాసులకు న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

## బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సిద్దార్థ కాలేజీలో ఓరియంటేషన్ డే

- ముఖ్యఅతిథిగా మోటివేషన్ స్పీకర్ సుదీర్ సంద్ర



(తెలంగాణ కెరటం) ఘట్కేసర్ ప్రతినిధి / ఆగస్టు 28 : ఘట్ కేసర్ మండల పరిధి లోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ నారపల్లి కోరముల రోడ్డు మంగళవారం ఉదయం 10 గంటలకు బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కాలేజీలో ఓరియంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషన్ స్పీకర్ సుదీర్ సంద్ర పాల్గొని పిల్లను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ జ్యోతి, ప్రిన్సిపల్ జనార్ధన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మరియు ఫస్ట్ ఇయర్ హెచ్ ఓ డి ఉదయ్ కిరణ్, అకౌంట్స్ డిపార్ట్మెంట్ సంధ్య కవిత మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దొంతి నవీన్, పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా రామాయంపేట కళ్యాణి శుభ వేదిక లో రామాయంపేటకు చెందిన తుజాల రమేష్ గౌడ్ కుమార్తె వివాహ కార్యక్రమంలో రామయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, అల్లాడి వెంకటేష్, సుంకోజు దామోదర్ కోటి, యుగంధర్ రావు, కమలాకర్, చిలుక స్వామి,వినయ్ సాగర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి.

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన మెదక్ జిల్లా పోలీస్ శాఖ హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెూం గార్డ్ వర ప్రసాద్కుమారుడు సురజ్ ని జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ నెల 04.08.2024 నాడు జాతీయ స్థాయి కరాటే , కుంపు ఛాంపియన్ షిప్ -2024 హైదరాబాద్ లో నిర్వహించిన ఈ పోటీల్లో స్వర్ణ పతాకం సాధించారు. ఈ సందర్భంగా పతకం గెలిచిన జె. సురజ్ ని అభినందించారు. అలాగే క్రీడల్లో రాణించే వారికి ఉన్నత విద్య అభ్యసించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్,మహేందర్,మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ నరేష్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ చేయాలంటూ రేపు జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాలు విజయవంతం చేయండి.

- సీపీఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ పిలుపు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 28): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని హాజీపూర్ గ్రామములో బుధవారం రైతు రుణమాఫీ కానీ రైతులతో కలసి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 22 లక్షల మందికి 18 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని, ఇంకా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రేపు గురువారం అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగే రైతు రుణమాఫీ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కే. బాలనారాయణ, శివ శంకర్, ఇద్దయ్య, రమేష్ ,రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే ఎమ్మెల్సీ కవితకు బెయిల్

- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,28 : ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతకు బెయిల్ వస్తుందన్న విషయం ఊహించిందేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే బెయిల్ వచ్చిందని పేర్కొన్నారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని, కానీ పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. బీజేపీకి బీఆర్ఎస్ దాసోహం అయిందని, కేటీఆర్, హరీశ్ లు ఢిల్లీలో బీజేపీ నేతలకు ఆపద మొక్కులు మొక్కారని వ్యంగ్యం ప్రదర్శించారు. బీజేపీ నేతల ఇళ్ల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని, తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇక బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందని అన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళులు.

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: ఆనాడు హైదరాబాదులోని బషీర్ బాగ్ వద్ద విద్యుత్తు కోసం పోరాటంలో పాల్గొని అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. హైదరాబాదు బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి కేవల్ కిషన్ భవన్ లో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి 2000 సంత్సరంలో చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలపై విద్యుత్ బరాలు మోపాడని ఈ బారాలకు వ్యతిరేకంగా సిఐటియు, సిపిఎంతో పాటు ఇతర వామపక్ష పార్టీల అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జర్పించిన కాల్పుల్లో విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ముగ్గురు ప్రాణాలు అర్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రజలపై దొంగచాటుగా కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపిందని అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఉచిత 200 యూనిట్లు కరెంటు ఇవ్వకుండా ప్రజలను తప్పుడు దారిన పడేస్తుందని అన్నారు. మరొక వైపు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రైతాంగం వాడుకునే వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతరేక విధానాల పై విద్యుత్ పోరాట అమరుల త్యాగం స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అజయ్, సత్యం,భానుచందర్, సిద్ధూ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు.

- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు తెలిపారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 28: రుణమాఫీ 2024 లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా కుటుంబ నిర్ధారణ కాకపోవడం వల్ల 16,450 మంది రైతుల కుటుంబాలకు రుణమాఫీ నిధుల విడుదల కాలేదు వీరందరి సౌలభ్యం కోసం ప్రభుత్వం మండల వ్యవసాయ అధికారులకు మొబైల్ ఫోన్ నందు రైతు భరోసా అనే పేరుతో ఒక తయారు చేయడం జరిగింది. ఈ యాప్ ద్వారా కుటుంబ నిర్ధారణ కానీ రైతుల యొక్క కుటుంబ సభ్యుల వివరాలను గ్రామ గ్రామాల్లో పర్యటించి రైతుల నుండి సేకరించిన ఆధార్ కార్డు వివరాలను యాప్ లో పొందుపరచడం ద్వారా వారికి రుణమాఫీ నిధులు అందే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈరోజు ప్రారంభం కాబడింది అన్ని మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా పర్యటించి రైతుల యొక్క వివరాలు సేకరించడం జరుగుతుంది. కావున కుటుంబ నిర్ధారణ చేయని కారణంగా రుణమాఫీ కానీ రైతులు వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలతో పాటుగా దరఖాస్తు ఫారం తో పాటుగా ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినట్లైతే వారందరికీ రైతు భరోసా యాప్ నందు వారి వివరాలను పొందుపరిచి వారికి రుణమాఫీ నిధులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఎవరు కూడా ఆధైర్యపడవద్దని వివిధ సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులు తమ ఆధార్ కార్డు వివరాలను అందజేసి సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో తమ రుణమాఫీ స్థితిని తెలుసుకోవచ్చని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.



# మార్కెట్‌లోకి విడుదలైన మరో రెండు ఎలక్ట్రిక్ వెహికల్స్..

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోంది. అందుకు అనుగుణంగానే ఆయా సంస్థలు కూడా కొత్త కొత్త ఫీచర్లు కలిగిన ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తూనే ఉన్నాయి. కాగా ఇప్పటికే భారత మార్కెట్ లోకి ఎన్నో రకాల ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా రకాల ఎలక్ట్రిక్ స్కూటర్లు మార్కెట్ లోకి విడుదల అయ్యాయి. వాటికి తోడు తాజాగా డియాన్ ఎలక్ట్రిక్ వెహికల్స్ సంస్థ రెండు ఇ స్కూటర్లకు ప్రారంభించింది. చెన్నైలో కొత్తగా షోరూమ్ ను కూడా మొదలు పెట్టింది. మరి ఈ డియాన్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ప్రత్యేకతలు, ధర వివరాల విషయానికి వస్తే.. పవర్ ట్రాన్స్ మొబిలిటీ లిమిటెడ్ యాజమాన్యంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ మొబిలిటీ బ్రాండ్ డియాన్ ఎలక్ట్రిక్ వెహికల్స్. ఈ సంస్థ ఇటీవలే రెండు కొత్త ప్రత్యేకమైన ఇ స్కూటర్ మోడళ్లను పరిచయం చేసిన విషయం తెలిసిందే. వాటికి ఆగస్టా ఎస్పీ, ఆస్టా ఎఫ్ హెచ్ అని నామకరణం కూడా చేసింది. చెన్నైలోని రామాపురంలో కంపెనీ తన కొత్త షోరూమ్ ను ప్రారంభించింది. ఈ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఏడు ఈవీ మోడళ్లు ఉన్నాయి. అలాగే మూడు షోరూమ్ లు, ఐదు సర్వీస్ సెంటర్ల కూడా ఏర్పాటు చేయనున్నారు. సర్వీస్ ప్రొవైడర్ తో భాగస్వామ్యంతో వినియోగదారులు తమిళనాడు అంతటా 256 స్టేషన్లలో వాహన సేవలను పొందవచ్చు. కాగా ఈ అగస్టా ఎస్పీ ఇ స్కూటర్ లోని 7.5 కేడబ్ల్యూ పీక్ పీఎంఎస్ఎం హబ్ మోటార్ తో పనితీరును చాలా సమర్థంగా ఉంటుంది. ఈ బండి గరిష్టంగా 120 కేఎంపీహెచ్ వేగంతో పరుగులు తీస్తుంది. వెనుక స్ప్రింగ్ లోడ్ హైడ్రాలిక్ సస్పెన్షన్ ప్రత్యేకంగా అమర్చారు. అలాగే ఆస్టా ఎఫ్ హెచ్ వెనుక మోనో స్ప్రింగ్ లోడ్ హైడ్రాలిక్ సెటప్‌తో కూడిన అధునాతన బ్రేకింగ్ సిస్టమ్ కూడా ఉంది. ఫ్రంట్ టెలిస్కోపిక్ సస్పెన్షన్ వల్ల భద్రత, సౌకర్యం మరింత పెరుగుతుంది. రెండు మోడళ్లలో యాంటీ థెఫ్ట్ లాక్‌లు, ఫ్రంట్ ప్రొజెక్టర్ ఎల్‌ఈడీలు, వెనుక వైపు సాధారణ ఎల్‌ఈడీలు ఉన్నాయి.

# దేశీయంగా 6 లక్షల 'యాపిల్' ఉద్యోగాలు



మనదేశంలో తయారీ, విక్రయ కార్యకలాపాలను పెంచుతున్న అమెరికా దిగ్గజ సంస్థ యాపిల్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి కల్లా 6 లక్షల ఉద్యోగాలను సృష్టించగలదని ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. ఇందులో ప్రత్యక్షంగానే 2 లక్షల ఉద్యోగాలుంటాయని.. అందులోనూ 70% మహిళలకే ఇవ్వనున్నట్లు అంచనా. కంపెనీ, ఆ సంస్థ సరఫరాదార్లు ప్రభుత్వానికి సమర్పించిన సమాచారం ఆధారంగా ఈ అంచనాలు వెలువడ్డాయి. యాపిల్ కోసం మనదేశంలో ఐఫోన్లు, ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్న 3 కాంటాక్టు కంపెనీలైన ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ (అంతక్రితం విస్ట్రాన్), పెగాట్రాన్‌లు ఇప్పటికే 80,872 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించాయి. సరఫరాదార్లయిన టాటా గ్రూప్, సాల్‌కామ్ప్, మదర్‌సన్, ఫాక్స్‌లింక్ (తమిళనాడులో)బీ సన్‌వోడా (ఉత్తరప్రదేశ్)బీ ఏటీఎల్ (హరియాణ)బీ జబిల్(మహారాష్ట్ర) సంస్థలన్నీ కలిసి మరో 84,000 ఉద్యోగాలను ప్రత్యక్షంగా ఇచ్చినట్లు సమాచారం. స్మార్ట్‌ఫోన్ పీఎల్ఐ (ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక) పథకాన్ని 2020లో ఆవిష్కరించినప్పటి నుంచి యాపిల్ వెండర్లు, సరఫరాదార్లు మొత్తం 1,65,000 ప్రత్యక్ష ఉద్యోగాలిచ్చాయని ఒక అధికారి వివరించారు. టాటా గ్రూప్‌నకు తమిళనాడులోని హొసూర్‌లో ఉన్న ప్లాంటు నుంచి ఐఫోన్లు అక్టోబరులో విపణిలోకి రానున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునే ఉద్దేశంలో కంపెనీ ఉన్నందున, ఈ ప్లాంటులో 50,000 మందిని నియమించుకోనున్నారు.

# జీ-సోనీ సంస్థల రాజీ

దిగ్గజ మీడియా సంస్థలు జీ-సోనీ సంస్థలు ఎట్టకేలకు రాజీ కుదర్చుకున్నాయి. ఇరు సంస్థల మధ్య నెలకొన్న వివాదం సమిసిపోయింది. జీ-సోనీ మధ్య విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత అనేక వివాదాలు నెలకొన్నాయి. ఒప్పంద రద్దు అనంతరం పరస్పరం పెట్టుకున్న కేసులను ఉపసంహరించుకునేందుకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు మంగళవారం ఇరు సంస్థలు వెల్లడించాయి. నష్టపరిహారం కోసం న్యాయ పోరాటాలు చేయాలని రంగంలోకి దిగాయి. సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌తో పాటు, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ఇతర ఫోరమ్స్‌లో పరస్పరం దాఖలు చేసుకున్న న్యాయ పోరాటాలకు ముగింపు పలకాలని అంగీకారానికి వచ్చాయి. ఎవరికి వారు మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో సొంతంగా రాణించడంపై దృష్టి సారించాలని భావించాయి. 2023 ఆగస్టు 10న ఈ రెండు సంస్థలు విలీన ప్రతిపాదనలు చేసుకున్నాయి. జీ ఎంటర్‌టైన్మెంట్‌తో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా (ప్రస్తుతం కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్మెంట్) 10 బిలియన్ డాలర్లు (రూ.83 వేల కోట్లు) విలీన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ తర్వాత ఇరు సంస్థల మధ్య అభ్యంతరాలు రావడంతో వివాదాలు నెలకొన్నాయి. తాజాగా సమసి పోవడంతో మంగళవారం జీ ఎంటర్‌టైన్మెంట్ సంస్థ షేర్లు ఒక దశలో ఏకంగా 14 శాతం పెరిగాయి. చివరకు 11.56 శాతం లాభంతో ముగిశాయి.

# ఆ రోజు ఒక్క ఆర్డరూ రాలేదు




ఇంట్లో కూర్చునే నచ్చిన రెస్టారంట్ల నుంచి ఆహారాన్ని తెప్పించుకొని ఆస్వాదిస్తోంది ఈ తరం. ఫుడ్ డెలివరీ యాప్స్ స్విగ్గీ, జొమాటో ప్రజలకు ఈ సౌకర్యాలను అందిస్తున్నాయి. ఈ ప్రయాణంలో స్విగ్గీ పదేళ్లు పూర్తి చేసుకుంది. దీనిని ఉద్దేశిస్తూ ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీహర్ష మాజేటి సామాజిక మాధ్యమాల్లో ఒక పోస్టు పెట్టారు. తన ఫస్ట్ డే గురించి వెల్లడించారు. 'ఆగస్టు 6, 2014లో మేం స్విగ్గీని ప్రారంభించాం. ఫుడ్ ఆర్డర్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూశాం. కానీ, మొదటిరోజు మాకు ఒక్క ఆర్డరూ రాలేదు. మరుసటి రోజు తొలి ఆర్డర్ అందుకున్నాం. అదే మా జర్నీలో అసలైన ప్రారంభానికి గుర్తు. మా తొలి భాగస్వాముల్లో ఒకటైన ట్రఫుల్స్ రెస్టారంట్ నుంచి ఆహారం కోసం మాకు రెండు ఆర్డర్లు వచ్చాయి. అప్పటి నుంచి వారితో మా భాగస్వామ్యం బలపడింది. ఒక దశలో ఒక్క రోజులో 7261 ఆర్డర్లు అందుకున్నాం" అని శ్రీహర్ష తన సంస్థ ఎదుగుదల గురించి వెల్లడించారు. ఫుడ్ డెలివరీ కాన్సెప్ట్ అప్పుడప్పుడే అందరికీ చేరువవుతోన్న తరుణంలో తమపై విశ్వాసం ఉంచిన రెస్టారంట్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మూడు లక్షల రెస్టారంట్లతో కలిసి పనిచేస్తున్నామన్నారు. అది తమకెంతో గర్వకారణమని తెలిపారు. ఆ మద్దతే ప్రతి ఇంట్లో తమ పేరు వినిపించేందుకు కారణమైందన్నారు.

# తగ్గిన బంగారం, పెరిగిన వెండి ధరలు ?

బంగారం ధరలో ప్రతీ రోజూ హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. ఓరోజు పెరిగితే, మరో రోజు తగ్గుతున్నాయి. బుధవారం దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. సోమవార ఉదయంతో పోల్చితే ఈరోజు తులంపై సుమారు రూ. 10 వరకు తగ్గింది. దీంతో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,020కి చేరువైంది. మరి ఈరోజు దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,800గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,170 వద్ద కొనసాగుతోంది. అదే విధంగా ఆర్థిక రాజధాని ముంబయి విషయానికొస్తే ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,930కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,020 వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,930, 24 క్యారెట్ల



బంగారం ధర రూ. 73,020 వద్ద కొనసాగుతోంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,930కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,020 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,930కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,020 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతో పాటు, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు మాత్రం పెరిగాయి. బుధవారం కిలో వెండిపై రూ. 100లు పెరిగింది. దీంతో ఢిల్లీతోపాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 88,600గా ఉండగా.. చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో అత్యధికంగా రూ. 93.600 వద్ద కొనసాగుతోంది.

# స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..


దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల బాట పట్టాయా.. మంగళవారం ఉదయం 9.32 గంటలకు స్వల్ప నష్టాలతో మార్కెట్లు ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 61 పాయింట్లు తగ్గింది. దీంతో 81,635 వద్ద ట్రేడవుతున్నది. ఇక నిఫ్టీ 22 పాయింట్లు తగ్గి 24, 989 వద్దకు చేరుకుంది. అయితే సోమవారం సాయంత్రం మాత్రం మంచి లాభాలతో ముగిసాయి. నిఫ్టీలోని 50 లిస్టెడ్ కంపెనీల్లో 33 లాభాల్లోనే కొనసాగాయి. ఇందులో హిందాల్కో, ఎన్టీపీసీ, ఓఎన్జీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్సీఎల్ టెక్ కంపెనీలు అత్యధిక లాభాల్లో కొనసాగాయి. సెన్సెక్స్ లోని 30 స్టాక్ లలో 21 లాభాల్లోనే కొనసాగాయి. ఇందులో ఎన్టీపీసీ, హెచ్సీఎల్ టెక్, బజాజ్ ఫిన్ సర్వ్ 4 శాతం మేర లాభాలు అందుకున్నాయి. ఇక మంగళవారం కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఉదయాన్నే కొంత నష్టాలతో మొదలయ్యాయి. ఇక ప్రస్తుతం అమెరికా డాలర్ ఇండెక్స్ 100.8 పాయింట్లకు చేరుకున్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 81 డాలర్ల వద్దకు చేరుకున్నాయి. గత సెషన్ లో అమెరికా మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. అయితే సెప్టెంబర్ లో జరగబోయే ఫెడ్ సమావేశంలో కీలక వడ్డీ రేట్లను 25 నుంచి 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తారని టాక్ వినిపిస్తున్నది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక




గణంకాలు ఈ వారాంతన వెలువడనున్నాయి. జులై నెలకు సంబంధించిన మౌలిక సదుపాయాల రంగాల వివరాలు కూడా వెల్లడించనున్నారు. దీంతో పాటు దేశ, విదేశాల్లో నెలకొన్న పరిస్థితులు, రూపాయి కదలికలు కూడా మార్కెట్లను ప్రభావితంచేయనున్నాయి. కాగా ఎఫ్ఐఐలు రూ. 483 కోట్లు విలువ చేసే షేర్లను కొన్నారు. అదేసమయంలో దేశీయ మదుపర్లు రూ. 1870.22 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. విదేశీ సంస్థాగత మదుపర్లు ఈ నెలలో ఇప్పటివరకు రూ. 30102.4 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# భారత్ బయోటెక్ నుంచి ఓరల్ కలరా


## వ్యాక్సిన్ హిల్‌కాల్ ఆవిష్కరణ




ప్రముఖ వ్యాక్సిన్ల తయారీ కంపెనీ భారత్ బయోటెక్ కొత్తగా కలరా వ్యాక్సిన్‌ను విడుదల చేసింది. దీనిని సింగపూర్‌కు చెందిన హిల్‌మాన్ లేబొరేటరీస్ బిబివి131 వ్యాక్సిన్ పేరుతో అభివృద్ధి చేసిందని భారత్ బయోటెక్ వెల్లడించింది. భారత్‌లో దీన్ని తయారు చేయడానికి లైసెన్స్‌ను పొందినట్లు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ క్రిష్ణా ఎల్లా తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్ హెల్త్‌కు హిల్‌కాల్ దోహదం చేయనుందన్నారు. కలరా అనేది నివారించదగినది. అయినప్పటికీ 2021 నుంచి ఈ వ్యాధి వల్ల మరణిస్తున్న వారి సంఖ్య ఏ మాత్రం తగ్గడం లేదు. 2023 ప్రారంభం నుంచి 2024 మార్చి వరకు 31 దేశాల్లో 8,24,479 కేసులు నమోదయ్యాయి.

ఇందులో సుమారు 5,900 మంది మరణించారు. ఈ మరణాల సంఖ్యను తగ్గించడానికి భారత్ బయోటెక్ ఓరల్ కలరా వ్యాక్సిన్ తీసుకొచ్చింది. భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 200 మిలియన్ డోస్‌ల వరకు ఉత్పత్తి చేయడానికి హైదరాబాద్, భువనేశ్వర్‌లలో పెద్ద ఎత్తున తయారీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసింది. 2030 నాటికి కలరా సంబంధిత మరణాల సంఖ్య 90 శాతం తగ్గించాలనేది ప్రధాన లక్ష్యమని కృష్ణ ఎల్లా తెలిపారు.

# సంకుచిత జాతీయవాదం ప్రమాదకరం



కన్నూర్ : సంకుచిత జాతీయవాద ధోరణుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాల్సిందిగా ప్రగతిశీల చింతనాపరులకు, సాంస్కృతిక కార్యకర్తలకు కేరళ సాహిత్య వేత్తలు పిలుపునిచ్చారు. కన్నూర్‌లోని ఇ.కె.నయనార్ అకాడమీలో పురోగమన కళా సాహిత్య సంగమ్ 13వ రాష్ట్ర మహాసభ మంగళవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేరళ సాహిత్య అకాడమీ అధ్యక్షులు కె సచ్చిదానందన్ మాట్లాడుతూ దేశభక్తి పేరుతో దళితులు, ముస్లిమ్‌లపై హింస పెరగడాన్ని తీవ్రంగా ఖండించారు. సమైక్య హిందూ మతం అన్న భావనను ఆయన సవాలు చేశారు. భారత ప్రజల గురించి చెప్పేందుకు అరబ్బులు, యురోపియన్లు చారిత్రకంగా ఈ హిందూ పదాన్ని వాడేవారని ఆయన పేర్కొన్నారు. విభజించబడిన సమాజంలో ఏక హిందూమత భావన అన్నది అంతర్గతంగా లోపభూయిష్టంగా వుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త పెట్టుబడిదారీవాదం, హిందుత్వాల సంకీర్ణమని ఆయన అభివర్ణించారు. ఫాసిజానికి సంబంధించిన అన్ని శక్తులు ఈ కూటమిలో వున్నాయన్నారు. భారతదేశాన్ని స్వేచ్ఛా భూమిగా మార్చేందుకు నిరంతర పోరాటం కొనసాగించాలని, అవిశ్రాంతంగా ప్రతిఘటన చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భాష, సాహిత్యం, కళా రూపాలను సాధనాలుగా ఉపయోగించుకోవాల్సి వుందన్నారు. వర్గ, నైతిక అసమానతలను ఎదుర్కొనాలని ఆయన సాంస్కృతిక కార్యకర్తలకు పిలుపిచ్చారు. సమాజంలో పురుషాధిక్యత పెరిగిపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొత్తగా తలెత్తుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు సామాజిక వాణిని పరిపుష్టం చేయాల్సి వుందని, అత్యంత అప్రమత్తంగా వుండాల్సి వుందని ఆయన పునరుద్ఘాటించారు. కేరళవ్యాప్తంగా 3 వేలకు పైగా సాహిత్య సంగమ్ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు, 650 మంది రచయితలు ఈ మహాసభలో పాల్గొన్నారు.

## 8 మంది భారత జాలర్లను అరెస్ట్ చేసిన శ్రీలంక నేవీ

చేపల వేట కోసం వెళ్లిన ఎనిమిది మంది భారత జాలర్లను శ్రీలంక నేవీ అరెస్ట్ చేసింది. జాలర్లు తెల్లవారుజామున తమిళనాడులోని రామేశ్వరం నుంచి బయలుదేరి ధనుష్కోడి, తలైమన్నార్ ప్రాంతంలో చేపలు పడుతుండగా, శ్రీలంక నేవీ పెట్రోల్ బోట్లు వారిని చుట్టుముట్టి, ఎనిమిది మంది జాలర్లను అరెస్టు చేసి, పడవను స్వాధీనం చేసుకున్నాయి. అరెస్టు చేసిన జాలర్లను మన్నార్ మత్స్యశాఖ అధికారులకు అప్పగించనున్నారు. అంతర్జాతీయ సముద్ర సరిహద్దు దాటినందుకే వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి అరెస్ట్‌ను రామేశ్వరం ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ధృవీకరించారు. ఇదిలా ఉంటే అంతర్జాతీయ సముద్ర సరిహద్దును దాటుతున్నారనే నెపంతో 72 రోజుల్లో శ్రీలంక నావికాదళం దాదాపు 163 మంది జాలర్లను అరెస్టు చేసింది. అయితే ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన చర్చల అనంతరం వారిని విడతల వారీగా విడుదల చేస్తున్నారు. మరోవైపు జాలర్లు ఈ అరెస్ట్‌లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపల వేటకు వెళ్లిన ప్రతిసారి అరెస్ట్ చేయడం వలన తమిళనాడులోని రామనాథపురం, నాగపట్నం, పుదుకోట్టైలోని మత్స్య పరిశ్రమ తీవ్రంగా నష్టపోయిందని, శ్రీలంక, భారత్‌ల మధ్య దౌత్యపరమైన చర్చల ద్వారా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కామ్రేడ్ కమలాతో చర్చకు ఒప్పందం కుదుర్చుకున్న ట్రంప్



డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలాహారిస్‌తో డిబేట్ లో తలపడేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. కామ్రేడ్ కమలాహారిస్‌తో చర్చకోసం రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోస్టు పెట్టారు. ఈ చర్చ ఏబీసీ ఫేక్‌న్యూస్‌లో అది ప్రసారమవుతుందని.. అదో అసహ్యకరమైన, అన్యాయమైన వార్తా సంస్థ అని ఫైర్ అయ్యారు. సెప్టెంబర్ 10న ఫిలడెల్ఫియాలో సంవాదం జరగనుందని అన్నారు. బిగ్ డిబేట్ గురించి చెబుతూన్ డెమొక్రాట్లపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. కాగా.. సంవాదంలో పాల్గొనేందుకు నిర్దిష్ట షరతులు, నియమాలను ఉన్నాయని వెల్లడించారు

. డిబేట్ నిబంధనల వల్ల చర్చ రద్దు జరగవచ్చని వస్తున్న ఊహాగానాల మధ్య ట్రంప్ బిగ్ డిబేట్ జరగనున్నట్లు ప్రకటించారు. జూన్ 27న సీఎన్ఎన్‌లో అధ్యక్షుడు జోబైడెన్‌తో జరిగిన చర్చలో పాటించిన నియమాలనే అనుసరించనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. తాను, కమలా హారిస్ ఆ నియమాలే పాటించాలని ఒప్పందానికి వచ్చినట్లు తెలిపారు. ఈ డిబేట్ జరిగేటప్పుడు ప్రత్యక్ష ప్రేక్షకులు ఉండరని చెప్పారు. అభ్యర్థులు మాట్లాడనప్పుడు మైక్రోఫోన్లు మ్యూట్ చేసి ఉంటాయని తెలిపారు. చర్చ న్యాయమైనదిగా, సమానమైనదిగా ఉంటుందని ఏబీసీ హామీ ఇచ్చిందన్నారు. ఎవరికీ ముందుగానే ప్రశ్నలు ఇవ్వలేదని ఏబీసీ పేర్కొన్నట్లు వెల్లడించారు. మరోవైపు, 2020 ఎన్నికల ఫలితాల తర్వాత చెలరేగిన హింసలో ట్రంప్‌పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన కొత్త అభియోగపత్రాన్ని ప్రత్యేక న్యాయవాది జాక్ స్మిత్ దాఖలు చేశారు. ప్రధాన ఆరోపణలను అలాగే ఉంచుతూ.. ఇమ్యూనిటీపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రతిస్పందనగా కొన్ని అంశాలను వదిలివేశారు.

# శాంతియుత మార్గమే మేలు



న్యూఢిల్లీ : ఘర్షణలకు తావులేని శాంతియుత పరిష్కార మార్గాలకే భారత్ కట్టుబడివుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. అమెరికా ప్రోద్బలంతో రష్యాపై ఉక్రెయిన్ కాలుదువ్వడం, అనంతరం ఉక్రెయిన్‌లో రష్యా సైనిక ఆపరేషన్ చేపట్టడంతో అక్కడ ఘర్షణాత్మక వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌లో పర్యటించివచ్చిన మోడీ మంగళవారం రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ పర్యటన విశేషాలను ఆయనతో పంచుకున్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రష్యా-ఉక్రెయిన్ ఘర్షణపై పరస్పర వైఖరులను పుతిన్‌తో పంచుకున్నట్లు తెలిపారు. సమస్యకు త్వరితగతిన, అన్ని పక్షాలు కట్టుబడి వుండేలా, శాంతియుత పరిష్కారానికి భారత్ కట్టుబడి వుందని మోడీ ఆ పోస్టులో పేర్కొన్నారు. రష్యా, భారత్ మధ్య గల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే చర్యలపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. అక్టోబరు 22 నుండి 24 వరకు కజన్‌లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరవుతానని మోడీ ఈ సందర్భంగా పుతిన్‌కు స్పష్టం చేశారు. బ్రిక్స్‌ను విస్తరించిన తర్వాత జరుగుతున్న మొదటి సదస్సు ఇదే. వివిధ స్థాయిల్లో ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించడానికి పుతిన్, మోడీలు అంగీకరించారు. జులైలో రష్యాలో భారత ప్రధాని పర్యటించినపుడు వాణిజ్య ఆర్థిక రంగాల్లో కుదిరిన ఒప్పందాలను అమలు చేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. ప్రస్తుతం బ్రిక్స్‌కు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రష్యా కజన్‌లో సదస్సుకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఏడాది జనవరి 1న ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లు బ్రిక్స్‌లో చేరాయి. దీంతో బ్రిక్స్ 10 మంది సభ్యులు గల బ్లాక్‌గా మారింది. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు వ్యవస్థాపక సభ్యులుగా వున్నాయి.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలకంగా మారిన ఏడు రాష్ట్రాలు..



అగ్రరాజ్యం అమెరికాలో వచ్చే నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ తరుపున భారత సంతతి మహిళ కమలా హారిస్ పోటీ చేయనుండగా , రిపబ్లిక్ పార్టీ నుంచి మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో సారి పోటీ చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేల అధ్యక్ష అభ్యర్థులిద్దరు తమ ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఈ ఎన్నికల్లో సుమారు 24 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అమెరికాలో మొత్తం 50 రాష్ట్రాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో 50 రాష్ట్రాల్లోని ఏడు రాష్ట్రాలు కీలకం కానున్నాయి. ఈ రాష్ట్రాల్లోని ఓటర్లే దేశాధ్యక్షుడు ఎవరనేది నిర్ణయిస్తాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడు రాష్ట్రాల్లో తటస్థంగా ఉన్న ఓటర్ల మనస్సులు దోచుకోవడంపైనే ఇరువురు నేతలు ఫోకస్ చేశారని తెలుస్తోంది. అరిజోవా, జార్జియా, మిషిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విష్కాన్సిన్ అనే రాష్ట్రాలు ఈ ఏడు రాష్ట్రాలుగా చెప్పుకోవచ్చు. అరిజోవా రాష్ట్రం 2020 లో జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ రాష్ట్రం రిపబ్లికన్ పార్టీకి కంచుకోట. కానీ గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలోని మెజారిటీ ఓటర్లు డెమోక్రటిక్ పార్టీకి ఓటేశారు. ఈ నేపథ్యంలో 2024 అధ్యక్ష ఎన్నికల్లోనూ అరిజోవా రాష్ట్రం కీలకం కానున్నది. ఇక జార్జియాలో ఆఫ్రికన్ అమెరికన్ పౌరులు భారీగా నివసిస్తున్నారు. ఈ రాష్ట్రంలోని ఓటర్లు జో బైడెన్ విజయంలో ముఖ్య భూమిక పోషించారు. అలాగే మరో రాష్ట్రం మిషిగాన్, గత రెండు ఎన్నికల్లో అధ్యక్షుడి ఎన్నికలో కీలకంగా వ్యవరించింది. కాగా ఈ రాష్ట్రంలో అరబ్ అమెరికన్లు ఎక్కువ మంది ఉంటారు.

# వయనాడ్ పునరుజ్జీవనానికి సహకరించండి



న్యూఢిల్లీ: కొండచరియలు విరిగిపడి చిన్నాభిన్నం అయిన వయనాడ్ పునరుజ్జీవనానికి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కోరారు. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వయనాడ్ విపత్తుపైనే ప్రధానంగా ఆయన మోడీతో చర్చించారు. ఈ విపత్తులో సర్వం కోల్పోయిన బాధితుల పునరావాసం కోసం కేంద్రం ఉదారంగా స్పందించి సముచితమైనరీతిలో ఆర్థిక సహాయం అందించాలని కేంద్రాన్ని విజయన్ కోరినట్లు కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) తెలిపింది. ఈ విపత్తుపై వివరణాత్మక సమగ్ర నివేదికను కూడా ప్రధానికి ముఖ్యమంత్రి అందజేసినట్లు పేర్కొంది. మరోవైపు వయనాడ్ పునరావాసంతో సహా బాధితులను ఆదుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించేందుకు పినరయి విజయన్ గురువారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ప్రధానంగా బాధిత కుటుంబాలకు శాశ్వత వసతి ఏర్పాటు చేయడం పెద్ద సవాలుగా మారిన నేపథ్యంలో అన్ని వసతులతో కూడిన టౌన్‌షిప్‌ను సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో రాజకీయ పార్టీల నేతలతో పాటు రెవెన్యూ, అటవీ, జలవనరులు, విద్యుత్తు, రవాణా, రిజిస్ట్రేషన్, ఆర్థిక, పబ్లిక్ వర్క్స్, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన సంక్షేమ శాఖ మంత్రులు, ముఖ్య కార్యదర్శులు పాల్గొంటారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. వయనాడ్‌లో భారీ కొండచరియలు విరిగిపడడంతో 308 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే. మెప్పాడి ప్రాంతంలోని చూరల్‌మల, ముండక్కై ప్రాంతాలు పూర్తిస్థాయిలో విధ్వంసానికి గురయ్యాయి.

# జో బైడెన్‌పై సంచలన ఆరోపణలు చేసిన మెటా చీఫ్ మార్క్ జుకర్‌బర్గ్



అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అధికార డెమోక్రటిక్, ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు కమలా హ్యారిస్, డొనాల్డ్ ట్రంప్.. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్రంప్‌కు మద్దతు ప్రకటించగా.. తాజాగా మెటా చీఫ్ మార్క్ జుకర్‌బర్గ్ కూడా ట్రంప్‌కు పరోక్షంగా మద్దతు తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌పై జుకర్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేశారు. జో బైడెన్ సారథ్యంలోని డెమోక్రటిక్ ప్రభుత్వం తనను చాలా ఇబ్బంది పెట్టిందని, పదేపదే ఒత్తిళ్లకు గురి చేసిందని ఆరోపించాడు. కోవిడ్‌కు సంబంధించిన పోస్ట్‌లను సెన్సార్ చేయాలంటూ ఫేస్‌బుక్‌పై బైడెన్ అనేకసార్లు ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ హౌస్ జ్యుడిషియరీ కమిటీకి మార్క్ జుకర్‌బర్గ్ లేఖ రాశారు. మార్క్ జుకర్‌బర్గ్ రాసిన ఈ లేఖను జ్యుడీషియరీ కమిటీ తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ఇందులో పలు కీలక అంశాలను అతను ప్రస్తావించాడు. జో బైడెన్ ప్రభుత్వం అమెరికన్ల కోవిడ్ సమాచారాన్ని సెన్సార్ చేయమని ఫేస్‌బుక్‌పై ఒత్తిడి చేసిందని, బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ వివాదాస్పద ల్యాప్‌టాప్ కథనాలను కూడా పోస్ట్ కానివ్వకుండా బైడెన్ ప్రభుత్వం అడ్డుకుందని జూకర్‌బర్గ్ పేర్కొన్నారు. కోవిడ్‌పై సెటైరికల్ కామెంట్స్‌తో సహా ఎలాంటి కంటెంట్ అయినా సరే దాన్ని సెన్సార్ చేయమంటూ ఇబ్బంది పెట్టిందని స్పష్టం చేశారు. చివరకు వాటికి తలవంచాల్సి వచ్చిందని తెలిపారు. కంటెంట్‌ను సెన్సార్ చేయడానికే తుది నిర్ణయం తీసుకున్నట్లు జుకర్‌బర్గ్ వెల్లడించాడు. స్వేచ్ఛగా అభిప్రాయాలను తెలియజేయాల్సిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను ఒత్తిడికి గురి చేయడం సరికాదని జూకర్‌బర్గ్ లేఖలో పేర్కొన్నారు. తనకు వైట్ హౌస్ అధికారుల నుంచి ఒత్తిళ్లు ఎదురైనప్పుడే ఈ విషయాన్ని బయటపెట్టనందుకు చింతిస్తున్నానని ఈ లేఖలో స్పష్టం చేశారు.

# కుల్గామ్‌లో తరిగామి నామినేషన్



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా ఫోరం అభ్యర్థిగా సిపిఎం నేత, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ తరిగామి కుల్గామ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. కుల్గామ్ నియోజకవర్గం నుండి ఇండియా ఫోరం తరపున ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ ఎన్నికల్లో ఇండియా ఫోరంలోని కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌తో సీట్ల సర్దుబాటు చేసుకున్న నేపథ్యంలో కుల్గామ్ నుంచి తరిగామి బరిలో నిలువాలని ఫోరంలోని పక్షాలన్నీ ఏకగ్రీవంగా నిర్ణయించాయి. దీంతో ఇక్కడ నుండి సిపిఎం అభ్యర్థిగా తరిగామి పోటీ చేస్తున్నారు. 1996 నుండి వరుసగా నాలుగుసార్లు తరిగామి ఈ నియోజకవర్గం నుండి గెలిచారు. ఈ దఫా ఎన్నికల్లో దేవ్‌సర్ నియోజకవర్గం కూడా పోటీ చేయాలని సిపిఎం తొలుత భావించినా..ఫోరంలో కీలక భాగస్వామ్యపక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్ విజ్ఞప్తి మేరకు పోటీ నుంచి విరమించుకుంది.

ఈ మేరకు తరిగామితో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా చర్చలు జరిపారు. ఫోరం భాగస్వామ్య పక్షాల మధ్య ఐక్యతను కొనసాగించడం చాలా కీలకమని ఈ సందర్భంగా తరిగామి పేర్కొన్నారు. సమగ్ర దృక్పథంతో ఎన్నికలకు వెళ్ళేందుకు ఇండియా ఫోరం చేస్తున్న సమిష్టి కృషిని ఈ నిర్ణయం ప్రస్ఫుటం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా స్థానిక సమస్యల పరిష్కారంపైనే తరిగామి దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కుల్గామ్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల తనకు గల నిబద్ధతను కొనసాగిస్తున్నారు.

# చైనా ప్రాజెక్టులను ఆపడానికే ఉగ్రదాడులు..

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పలుచోట్ల జరిగిన ఉగ్రదాడుల్లో 73 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడులపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)లో భాగమైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆపడమే లక్ష్యంగా బలూచిస్థాన్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. మంగళవారం ఆయన మంత్రివర్గంతో నిర్వహించిన భేటీలో మాట్లాడారు. టెర్రరిస్టులు సీపీఈసీ, అభివృద్ధి ప్రాజెక్టులను ఆపాలనుకుంటున్నారని తెలిపారు. పాక్ చైనా మధ్య చీలికలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫైర్ అయ్యారు. ముష్కరులు ఇప్పటికైనా దాడులను ఆపాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో జరిగిన ఉగ్ర దాడులను చైనా తీవ్రంగా ఖండించింది. పాక్ ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు నిరంతరం తమ మద్దతు ఉంటుందని తెలిపింది. ఈ మేరకు డ్రాగన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చైనా కఠిన వైఖరిని అవలంభిస్తుందని తెలిపారు. సామాజిక స్థిరత్వాన్ని కొనసాగించడం, ప్రజల భద్రతకు భరోసా ఇవ్వడానికి చైనా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో ఉగ్రవాద నిరోధక, భద్రతా సహకారాన్ని పెంపొందించుకోవడానికి చైనా సిద్ధంగా ఉందని తెలిపారు. కాగా, ఖనిజాలు అధికంగా ఉన్న బలూచిస్థాన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి పాక్ చైనా సహాయం తీసుకుంది. సీపీఈసీ ఒప్పందం ద్వారా ఈ ప్రాంతంలో పలు ప్రాజెక్టులను చేపడుతోంది.

# హైడ్రా కేవలం హైదరాబాద్‌కే పరిమితమన్న సీఎం

ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న చాలా మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు.. డ్రైనేజ్‌ను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లోకి వదులుతున్నారని.. ఆ నీళ్లు హైదరాబాద్ ప్రజలు తాగాలా.. అని ప్రశ్నించారు. అందుకే కూల్చివేతలు చేపట్టినట్టు తెలిపారు. జన్వాడా ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ లీజ్‌కు తీసుకున్నట్టు చెబుతున్నారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. లీజు విషయాన్ని అఫిడవిట్‌లో ఎందుకు పేర్కొనలేదని ప్రశ్నించారు. నిబంధనలు అతిక్రమించి కట్టిన ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ ఎందుకు లీజుకు తీసుకున్నారని అడిగారు. కేటీఆర్‌ను డిస్క్వాలిఫై చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల విషయంలో అధికార పార్టీ, ప్రతిపక్షం అంటూ లేదని తెలిపారు. మొదట కూల్చింది కాంగ్రెస్ నేత పళ్లంరాజు నిర్మాణాన్నే అని తెలిపారు. జన్వాడ ఫామ్‌హౌస్‌కు గ్రామ పంచాయతీ అనుమతులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలను హైకోర్టు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. హైడ్రాకు పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తన ఫ్యామిలీ మెంబర్స్ అక్రమ నిర్మాణాలు ఉన్నా సరే.. తనకు లిస్ట్ ఇవ్వాలని.. తానే స్వయంగా నిలబడి కూల్చేపిస్తానని తెలిపారు. ఒవైసీ కాలేజీ విషయంలో విద్యాసంవత్సరం నష్టపోతుందని సమయం ఇచ్చామని.. విద్యార్థుల భవిష్యత్ ముఖ్యం కాబట్టి ఆలోచిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. కానీ 111 జీవోను అలాగే ఉంచుతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదిలా ఉంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకి ట్రాన్స్‌ఫర్ చేసిందని.. అందుకే కవితకు ఐదు నెలల్లో బెయిల్ వచ్చిందంటూ సంచలన కామెంట్లు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదే కేసులో నిందితులుగా ఉన్న కేజ్రీవాల్, సిసోడియాకు నెలలు దాటినా రాలేదని గుర్తుచేశారు.

మరోవైపు.. అందరికీ రుణమాఫీ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ల దగ్గర గ్రీవెన్స్ పెట్టామన్నారు. రుణమాఫీపై హరీష్ రావు, కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. రుణమాఫీ కానివారి లిస్ట్ కలెక్టరేట్‌లో ఇస్తే.. పరిశీలిస్తామన్నారు. ఇప్పటివరకు రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్నవారు.. పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.

# హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. మంగళవారం(ఆగస్టు 27న) బెయిలు మీద జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. అయితే.. నేడు ట్రయల్ కోర్టులో విచారణ ఉండటంతో.. ధర్మాసనం ముందు హాజరై నేడు (ఆగస్టు 28న) హైదరాబాద్ నివాసానికి చేరుకున్నారు. అయితే.. కవిత తన నివాసానికి చేరుకున్న వెంటనే మొట్టమొదటగా చేసిన పని.. తన సోదరుడైన కేటీఆర్‌కు రాఖీ కట్టటమే. కేటీఆర్‌కు, కవిత మధ్య ఉన్న బాండింగ్ అలాంటిది మరి. నిన్న జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా అన్నను హత్తుకుని కవిత ఏడ్వటంలోనే వాళ్ల మధ్య ఆప్యాయత తెలిసిపోతుంది. మరి.. ఎంతో ప్రేమతో రాఖీ కట్టిన చెల్లికి కేటీఆర్ ఏం బహుమతి ఇచ్చారని ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే.. ప్రతి రాఖీ పౌర్ణమికి తన అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టే కవిత.. ఈసారి మాత్రం జైలులోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా.. కేటీఆర్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. ఈసారి తన సోదరి కవిత తనతో లేరని.. కానీ తనతో నేను ఎప్పటికీ అండగా ఉంటానంటూ చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. ఈరోజు తన చెల్లి రాఖీ కట్టటంతోనే.. రాఖీ ఫీలింగ్ తీరిపోయింది అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కేటీఆర్. అయితే.. ప్రతిసారి పండుగకు ఇద్దరు రకరకాల గిఫ్టులు ఇచ్చిపుచ్చుకుంటుంటారు. అందులో ఓసారి కేటీఆర్‌కు కవిత హెల్మెట్ గిఫ్ట్ ఇచ్చి.. సరికొత్త పద్ధతికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీంతో.. వీళ్లిద్దరూ ఇచ్చుకునే బహుమతిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.రక్షా బంధన్ అంటేనే.. "నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.." అని చేసే వాగ్దానం. అయితే.. కవిత అరెస్టయినప్పటి నుంచి కేటీఆర్ ఎప్పుడుపడితే అప్పుడు ఢిల్లీకి వెళ్లటం.. బెయిల్ కోసం ప్రయత్నించటం, న్యాయనిపుణులతో చర్చలు జరపటం, అనారోగ్యానికి గురైనప్పుడు హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని.. నేనున్నాననే ధైర్యం చెప్పటం.. ఇలా ప్రతిసారి కేటీఆర్, కవితకు అండగా నిలిచారు. చివరికి.. ఐదున్నర నెలల తర్వాత కవితకు బెయిల్ వచ్చిందంటే.. దాని వెనుక కేటీఆర్ చేసిన గట్టి ప్రయత్నం ఉందనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఓ సోదరికైనా.. తన ప్రతి అడుగులో.. అది కష్టమైనా సుఖమైనా తన సోదరుడు అండగా ఉండాలనే కోరిక ఉంటుంది. అలాంటప్పుడు.. ఓ చెల్లిగా కవిత జైలులో ఐదున్నర నెలల పాటు ఉండటం, అందులోనూ అనారోగ్యంలో రెండు సార్లు ఆస్పత్రిపాలు కావటం, సుమారు 11 కిలోల బరువు తగ్గిపోయిన పరిస్థితిలో.. ప్రతి సందర్భంలో తోడు ఉంటూ.. ధైర్యం చెప్పటమే కాకుండా.. బెయిల్ వచ్చేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించి చివరికి.. తనను బయటకు తీసుకొచ్చాడంటే.. ఆ సోదరికి తన అన్న దగ్గరి నుంచి అంతకన్న ఇంకేం బహుమతి కావాలి. అందులోనూ.. తాను ఓ తల్లిగా తన పిల్లలకు ఐదున్నర నెలలు దూరంగా ఉండటం ఎంత ఇబ్బందికర విషయమో అంటూ కన్నీళ్లు పెట్టుకున్న కవితను.. తన పేగుబంధానికి దగ్గర చేయటంలో కీలక పాత్ర పోషించి కేటీఆర్.. ఇంకే బహుమతి ఇచ్చి ఆ చెల్లిని అంతకంటే ఎక్కువ ఆనందపర్చగలడు. ఈ క్రమంలో.. కవితకు బెయిల్ ఇప్పించి.. రాఖీ కట్టే కంటే ముందే జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే అతిపెద్ద బహుమతిని కేటీఆర్ ఇచ్చారంటూ బీఆర్ఎస్ శ్రేణులతో పాటు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఐదున్నర నెలలుగా తనకు దూరమైన చిరునవ్వును కేటీఆర్ తన చెల్లికి గిఫ్ట్‌గా ఇచ్చారంటూ కొందరు అభివర్ణిస్తుండగా.. ఒక అన్నగా.. చెల్లికి బెయిల్ ఇప్పించటం కంటే పెద్ద గిఫ్ట్ ఇంకేముంటుందని



మరికొందరు కామెంట్ చేస్తుంటే.. ప్రతి అడుగులో చెల్లికి అండగా ఉండే అన్న దొరకటమే కవితకు దొరికి పెద్ద గిఫ్ట్ అంటూ ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి రాఖీ పౌర్ణమి అయిపోయిన పది రోజులకు కవిత రాఖీ కట్టినా.. కేటీఆర్ మాత్రం విలువైన బహుమతి ఇచ్చి.. తన చెల్లి కళ్లల్లో ఆనంద పున్నమి వెలుగులు నింపారు.

# ఒంగోలులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్

దేశవ్యాప్తంగా 234 ప్రాంతాలలో, రాష్ట్రంలో 22 పట్టణాలలో నూతనంగా ఎఫ్‌ఎం స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి.మాతృభాషలో స్థానిక కంటెంట్‌ని పెంచడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియో ఫేజ్ ఇల్ పాలసీ కింద ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. రూ.784.87 కోట్ల అంచనాతో 234 కొత్త నగరాల్లో 730 చానళ్ల కోసం 3వ బ్యాచ్ కిందఈ-వేలం నిర్వహణ ప్రతిపాదనకు ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రాల వారీగా నగరాలు/పట్టణాల జాబితాను, ఎఫ్‌ఎం చానళ్ల సంఖ్యను బుధవారం పీఐబీ విడుదల చేసింది. కాగా మూడు చానల్స్‌తో ఒంగోలులో ఎఫ్‌ఎం స్టేషన్ ఏర్పాటు కానుంది. నగరాలు, పట్టణాలలో ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియో రోల్ అవుట్ కోసం అపరిమితమైన డిమాండ్ ఉంది. ఉపాధి కల్పన, స్థానిక మాండలికం, సంస్కృతిని పెంపొందించడంతోపాటు స్థానికుల్లో ప్రతిభ, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తోంది. కాగా ఒంగోలులో ఎప్పుడు ప్రారంభమవుతుందన్న విషయమైవివరాలు, విధి విధానాలు తెలియాల్సి ఉంది.

# మాగాణి సాగు ప్రశ్నార్థకం

ఒంగోలు, ఆగస్టు 28 ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది కూడా మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న సాగర్ కాలువల్లో గత ఏడాది నీరు రాక ఆయకట్టు భూముల్లో పంటలు సాగు కాలేదు. మొత్తం ఆయకట్టు 4.50 ఎకరాలు ఉండగా 3.50 లక్షల ఎకరాలలో ఆ నీరు ఆధారంగా పంటలు సాగు చేస్తారు. అందులో ఇంచుమించు లక్షన్నర ఎకరాల్లో మాగాణి, రెండు లక్షల ఎకరాలలో ఆరుతడి పంటలు వేస్తుంటారు. అయితే గతేడాది కృష్ణానదిలో ప్రవాహం లేక కాలువలకు రాక సాగర్ ఆయకట్టులో మాగాణి సాగు పూర్తిగా నిలిచిపోయింది. వర్షాధారంగా ఆరుతడి పంటలు కొంత మేర సాగయ్యాయి. వేలాది ఎకరాల వరి పంట పండే మాగా ణి భూము లు బీళ్లుగా మిగిలిపోయాయి. అయితే ఈఏడాది జూలైలోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కింది. ఇరవై రోజులపాటు వరద కొనసాగింది. శ్రీశైలం, సాగర్‌డ్యాంలు నిండి గేట్లు ఎత్తి సముద్రానికి నీటిని వదిలారు. దీంతో ఈ ఏడాది సాగుపై సాగర్ ఆయకట్టు రైతులు పూర్తి భరోసాతో ఉన్నారు. అయితే డ్యాంలు నిండి పొంగిపొర్లుతున్నా ఉమ్మడి జిల్లాలో మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని యంత్రాంగం ఇప్పటికే ప్రకటించింది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అందుకు ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులే ప్రధాన కారణమని చెప్తున్నారు. సాగర్ కుడి కాలువకు 132 టీఎంసీల నీరు తీసుకొనే అవకాశం స్పష్టంగా ఉంది. అయితే వాస్తవ అవసరం మరో 40 నుంచి 50 టీఎంసీల వరకూ ఉంటుంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని కుడి కాలువ పరిధిలో సుమారు 11 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే వందలాది చెరువులు, ఎస్ఎస్ ట్యాంకులు ఉండటంతో ఆమేరకు అదనపు నీరు అవసరం. పుష్కలంగా వర్షాలు కురిస్తే ఆమేర సాగర్ నీటి అవసరం తగ్గుతుంది. అలాంటి సమయంలో వాటా ప్రకారం వచ్చే 132 టీఎంసీలకు అటుఇటుగా ఇస్తే పంట చేతికి వచ్చేది. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పంటలు వేశాక వర్షాలు సరిలేకపోతే సాగర్ డ్యాంలో ఉన్న నీటిని పంటలను కాపాడేందుకు ఇచ్చేవారు. రాష్ట్ర విభజన అనంతరం ఆ పరిస్థితి లేకుండా పోయింది. తక్షణం ఉమ్మడి జిల్లా కీలక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై దృష్టిసారించి రైతులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. గతంలో డ్యాంలు పొంగి గేట్లు ఎత్తిన సమయంలో కాలువలకు ఇచ్చిన నీటిని ఆ ఏడాది వాటా నీరు నుంచి మినహాయించే వారు. అలా వచ్చిన నీటితో రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లతోపాటు మొత్తం ఎస్ఎస్ ట్యాంకులు, నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ చెరువులు నింపేవారు. తద్వారా వాటా ప్రకారం వచ్చే నీటిని అవసరమైనప్పుడు తీసుకొనే సౌకర్యం కలిగేది. అలాగే ఇప్పుడు తక్కువనీటి అవసరం, తక్కువ కాల పంట సాగు వంటి అంశాలను పరిశీలించి రైతులకు మాగాణి సాగుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పుష్కలంగా వర్షాలు కురవడంతోపాటు నీటి సరఫరాను మెరుగ్గా చేయగలిగితే వాటా ప్రకారం వచ్చే దానితో పంట పండించుకొనే అవకాశం ఉంటుంది. కానీ ఈ ఏడాది ఇప్పటి దాకా పరిస్థితిని చూస్తే తీవ్ర వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. రబీ సీజన్‌లోనైనా ఏమేరకు వర్షం కురుస్తుందో తెలియదు. దీన్ని గమనించిన యంత్రాంగం ముందు జాగ్రత్తగా సాగర్ ఆయకట్టుకు సెప్టెంబరు మొదటివారంలో నీరు ఇస్తున్నట్లు ప్రకటించినా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని షరతు విధించింది. ఆ మేరకు అధికారికంగా కలెక్టర్, జలవనరుల శాఖ ఎస్ఈలు ప్రకటన కూడా ఇచ్చారు. దీంతో ఇప్పటి దాకా కృష్ణానది పరవళ్లు చూసి నార్లు పోసిన, పోసేందుకు సిద్ధమైన రైతులు ఆందోళన చెందుతున్నారు. కుడి కాలువకు వాటా ప్రకారం ఇచ్చే 132 టీఎంసీలతోనే సర్దుకోవాల్సి ఉంటుంది. అందులో ఉమ్మడి జిల్లాకు 43శాతం వాటా ప్రకారం 56.70 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది సాగుకు 57 టీఎంసీలు, తాగునీటికి 12 టీఎంసీలు వెరసి 69 టీఎంసీలు అవసరంగా ఎన్ఎస్‌పీ ఒంగోలు సర్కిల్ అధికారులు అంచనా వేశారు. ఈమేరకు నెలక్రితమే ఉన్నతాధికారులకు నివేదించారు. అంటే వాటా ప్రకారం జిల్లాకు వచ్చే నీటి కన్నా వాస్తవ అవసరం దాదాపు 12 టీఎంసీలు అధికంగా ఉంది. ఆ మేర అదనపు నీరు సాగర్ నుంచి ఏ మేరకు వస్తుందన్నది అనుమానమే.

# పంచాయతీలకు నిధులొచ్చాయ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 28: నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలకు ఊరట లభించింది. ఎట్టకేలకు ఆర్థిక సంఘం నిధులు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీల జనరల్ ఫండ్‌తోపాటు ఆర్థికసంఘం నిధులను కూడా లాగేసుకోవడంతో గ్రామాల్లో ఎలాంటి పనులు చేసేందుకు అవకాశం లేకుండాపోయింది. నిధుల కోసం వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అ?ధికారంలోకి రావడంతో స్థానిక సంస్థల పాలకవర్గాలకు ఊరట కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెండింగ్‌లో ఉన్న ఆర్థికసంఘం నిధులను పంచాయతీలకు కేటాయించే విధంగా చొరవ తీసుకున్నారు. ఐదురోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేశారు. అవి రెండు రోజులుగా జిల్లాలోని గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు జిల్లాలోని 729 గ్రామపంచాయతీలకు రూ.37.95 కోట్లు, వడ్డీ కింద రూ.4.64 లక్షలు పంచాయతీ అకౌంట్లలో పడిపోయాయి. ఒక్కో పంచాయతీకి సరాసరిన రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ వచ్చాయి. ఈ ఆర్థిక సంఘం నిధులు బేసిన్ గ్రాంటు కింద రూ.15.18 కోట్లు, వడ్డీ కింద రూ.3.20 లక్షలు, టైడ్ గ్రాంట్ కింద రూ.22.77 కోట్లు, దాని వడ్డీ కింద రూ.1.44 లక్షలు కలిపి సుమారు రూ.38 కోట్ల మేర వచ్చాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం కలిగింది. ప్రభుత్వం ఇటీవల పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామసభలను నిర్వహించింది. వాటిలో ఉపాధి పథకం అనుసంధానంతో రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్ల నిర్మాణాలు, ఆర్థిక వనరులను పెంచేందుకు అవసరమయ్యే పలు రకాల పనులను అధికారులు ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు మంజూరుకావడంతో వాటి ద్వారా ఆయా పనులను సత్వరమే చేపట్టనున్నారు. మరోవైపు ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగుతోపాటు పలురకాల పనులు చేపట్టేందుకు దోహదపడనుంది. నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలను పూర్వవైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవడం పట్ల పాలకవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!

క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో కేబినెట్ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గం. డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మొదటి సారి పేపర్‌లెస్ ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించింది. అజెండా మొదలు.. నోట్స్ వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేశారు. కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు మంత్రివర్గ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ %-% కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ- కేబినెట్ నిర్వహించింది. ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం. కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్‌ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది. అవసరమైతే వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ %-% ఆఫీస్ తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది. రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియ భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు. రివర్స్ టెండర్ విధానం రద్దు చేసిన కేబినెట్. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదించింది. 2019లో లోపభూయిష్టంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానానికి స్వస్తి పలుకుతూ రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ యాక్ట్ %-% 2018 సెక్షన్ 4 ప్రకారం సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మేజర్ ప్రాజెక్టుల్లో భాగంగా తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్ పరిధిలో సాగయ్యే 89,449 ఎకరాలు, మీడియం ప్రాజెక్టుల క్రింద మడ్డువలసలో సాగు అయ్యే 24,877 ఎకరాలు, సూరంపాలెం మీడియం ప్రాజెక్టు క్రింద 11,931 ఎకరాలు మొత్తంగా 1,26,257 ఎకరాల ఆయకట్టు పరిధిని స్థిరీకరించడం, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ అండ్ ఫార్మేషన్ ఆఫ్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ నిబంధనలు %-% 2003 (జీవో ఎం.ఎస్ నంబర్ 20, , తేది: 20.02.2003) లోని రూల్ 12 (5) ను తొలగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ. 1226.68 కోట్ల అంచనా వ్యయంతో %బాశీ=% 2024-25 లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాలు బాగా కురుస్తున్నందున ప్రస్తుత సీజన్ లో అన్ని రిజర్వాయర్లు, చెరువులు నిండే విధంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే, విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. విశాఖపట్టణానికి మొదట లిఫ్ట్ విధానంలో నీరు అందిస్తాం.. పోలవరం పూర్తైన తర్వాత గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయి.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net